# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 279 | శుక్రవారం 10 మే 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# కులగణన చేస్తాం..

- రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయి
- పంద్రాగస్టు లోగా తెలంగాణలో రుణమాఫీ చేస్తామని హామీ
- పేదల లిస్ట్ తీసి ఒక్కో మహిళ ఖాతాలో రూ.1 లక్ష జమ చేస్తాం
- కులగణన చేస్తే ఎవరు ఎంతమందో తేలుతుందన్న రాహుల్ గాంధీ
- దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తామన్న కాంగ్రెస్ అగ్రనేత
- రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయన్న రాహుల్ గాంధీ

**నర్సాపూర్**

దేశంలో కులగణన చేస్తే ఎవరు ఎంతమంది ఉన్నారో తేలుతుందని... ఆ తర్వాత పేదలను ఎంపిక చేసి ఒక్కో కుటుంబం నుంచి ఒక్కో మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. నర్సాపూర్‌లో కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తుందని హామీ ఇచ్చారు. వివిధ వర్గాలు ఎంతనో తేలితే... అప్పుడు అసలైన రాజకీయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. తాము దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తామని... ప్రతి పేద కుటుంబం నుంచి ఓ మహిళను ఎంచుకొని... ఆ మహిళకు ఏడాదికి రూ.1 లక్ష జమ చేస్తామన్నారు. -మిగతా3లో



## బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా

- బీజేపీ వాళ్ళకు చెబుతున్నా... ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళను ఆ దేవుడు కూడా క్షమించడు
- దేవుడు గుడిలో ఉండాలి... భక్తి గుండెల్లో ఉండాలన్న రేవంత్ రెడ్డి
- రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ ఎన్నికల సమయంలోనే బీజేపీకి గుర్తుకు వస్తాయని విమర్శ

## కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాలి



- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు
- పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు
- కేసీఆర్‌తో బీజేపీ ఆటలు సాగలేదు.. సాగవు కూడా
- ఈ పదేండ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు ఒక్క పని కూడా చేయలేదు
- దవాఖానా, గుడి కట్టలేదు. పరిశ్రమలు కూడా తేలేదు

**హైదరాబాద్**

కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉంది.. నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రానికి రావాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కాదు. ఎందుకంటే వారు ఢిల్లీ గులామ్‌లు. ఇదే గులాబీ కండువా ఎగిరితే.. పార్లమెంట్‌లో మన గొంతు వినబడుతుంది. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్‌లో ఉండాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ -మిగతా3లో



## కలవరం ఎవరికో!

- సగం కంప్లీట్.. ఆధిక్యం ఎవరిది..?
- కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం
- గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఉత్తరాఖండ్, యూపీలో బీజేపీకి బలం
- తరువాతి నాలుగు విడతలే కీలకం..
- ఎవరి లెక్కలు ఒప్పు.. ఎవరి లెక్కలు తప్పు అనేది జూన్4న తేలిపోనున్న భవితవ్యం

# రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం



- చేతల ప్రభుత్వం కాదు.. మాటల ప్రభుత్వం
- కాంగ్రెస్ హామీలు అమలు కాలేదు.. కానీ మోదీ చెప్పింది చేస్తారు
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా
- అంతేకాదు ఇవి కుటుంబ అభివృద్ధి, దేశ అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు
- మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లు గెలిచాం
- మిగిలిన దశల్లో మొత్తం 400 సీట్లు గెలుస్తామని ధీమా
- రాష్ట్రంలో రాహుల్ బాబా ఇచ్చిన రుణమాఫీ హామీ ఇప్పటివరకు అమలు కాలేదు

**హైదరాబాద్**

2024 ఎన్నికలు రాహుల్ గాంధీకి, ప్రధాని మోదీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. హెూంమంత్రి యాదాద్రి భువనగిరిలోని బహిరంగ సభలో ప్రసంగించిన క్రమంలో ఈ మేరకు పేర్కొన్నారు. అంతేకాదు ఇవి కుటుంబ అభివృద్ధి, దేశ అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. తెలంగాణలో బీజేపీ 2019 ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలిచింది. కానీ ఈసారి 10 సీట్లు గెలవబోతున్నామని తెలిపారు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లు గెలిచామని, మిగిలిన దశల్లో మొత్తం 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముస్లింలకు 4% రిజర్వేషన్ ఇవ్వడంతో షెడ్యూల్ కులాలు, తెగల వారు ఇబ్బందులు -మిగతా3లో

## పెద్దసంఖ్యలో యువత ఉపాధి పొందుతోంది



- ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా తమ వ్యాపారాలకు రుణం తీసుకుని తమ కాళ్ల మీద తాము నిలబడలేదా
- పది లక్షల మందికి రోజ్‌గార్ మేళా ద్వారా నియామక పత్రాలు అందచేయలేదా
- నిరుద్యోగంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు



## కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ ప్రభుత్వమే

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయడం వృథా
- ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం
- ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- పోలింగ్ శాతాన్ని పెంచాలని పిలుపునిచ్చారు

**హైదరాబాద్**

రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ దోచుకుంటే.. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేసినా వృథానే, ఎందుకంటే కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ ప్రభుత్వమే అని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించాలని, మోదీని మరోసారి ప్రధానిగా -మిగతా3లో

## కేజ్రీవాల్ పిటిషన్‌ను వ్యతిరేకించిన ఈడీ..



- సుప్రీంలో అఫిడవిట్ దాఖలు
- అలా అయితే ఏ రాజకీయ నాయకుడిని అరెస్ట్ చేయలేం...
- కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వొద్దు: కోర్టుకు ఈడీ
- కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై రేపు ఉత్తర్వులు
- కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ఈడీ అధికారులు
- ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కేమీ కాదన్న ఈడీ
- ప్రచారం కోసం ఓ నాయకుడికి బెయిల్ ఇచ్చిన దాఖలాలు లేవని వెల్లడి

# ప్రియాంక గాంధీకి స్మృతి ఇరానీ సవాల్




**అమేఠీ :** సార్వత్రిక ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం హోరా హోరీగా సాగుతోంది. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి కేంద్ర మంత్రి, అమేఠీ బీజేపీ ఎంపీ అభ్యర్థి స్మృతి ఇరానీ సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం ఇచ్చేందుకు బీజేపీ సిద్ధమని స్మృతి ఇరానీ స్పష్టం చేశారు. అందులోభాగంగా ఏ టెలివిజన్ చానెల్‌లోనైనా.. ఏ యాంకర్ సమక్షంలోనానై... ఏ అంశంపైన అయినా ఎప్పుడైనా, ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు స్మృతి ఇరానీ సవాల్ విసిరారు. అయితే ఈ చర్చలో ఓ వైపు తాము కూర్చుంటామని.. మరోవైపు వీరిద్దరు కూర్చుంటే.. మీరు చేస్తున్న ఆరోపణలకు తాము సమాధానం ఇస్తామన్నారు. అయితే వీరి ఆరోపణలకు, సందేహాలకు సమాధానం ఇచ్చేందుకు తమ పార్టీ అధికార ప్రతినిధి సుదాంశు త్రివేది సరిపోతారని ఈ సందర్భంగా స్మృతి ఇరానీ పేర్కొన్నారు. ప్రధాని మోదీపైన ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో స్మృతి ఇరానీ ఈ విధంగా స్పందించారు. అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి స్మృతి ఇరానీ మరోసారి బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే 2019 ఎన్నికల్లో ఆమె చేతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాహుల్ గాంధీ ఓటమిపాలయ్యారు. అయితే ఈ సారి రాహుల్ గాంధీ.. అమేఠీ నుంచి కాకుండా రాయ్‌బరేలి నుంచి పోటీకి దిగారు. అమేఠీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు కేఎల్ శర్మను ఆ పార్టీ అధిష్టానం బరిలో దింపింది. గాంధీ కుటుంబానికి అమేఠి కంచుకోట అన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటిది ఆ స్థానం నుంచి గాంధీ కుటుంబంలోని వారు కాకుండా.. బయట వారు బరిలో దిగడంతో ఈ అంశంపై బీజేపీ ఆరోపణలు సంధించింది. ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీ ఓటమిని ఒప్పుకున్నట్లు అయిందని బీజేపీ ఆరోపించింది. మరోవైపు రాయ్‌బరేలీలో ఆమె సోదరుడు రాహుల్ గాంధీ గెలుపు బాధ్యతను ప్రియాంక గాంధీ భుజానికి ఎత్తుకున్నారు. ఆ క్రమంలో నియోజకవర్గంలోని రాహుల్ గెలుపు కోసం.. పకడ్బందీ వ్యూహం, ఎన్నికల నిర్వహణ, ప్రచారంకు సంబంధించిన అంశాల్లో ప్రియాంక తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ఇక గత ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి సోనియాగాంధీ గెలుపొందారు. కానీ ఆమె ఇటీవల రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎన్నికయ్యారు. దీంతో ఆ స్థానం నుంచి రాహుల్ బరిలో దిగారు. ఆయనకు ప్రత్యర్థిగా దినేష్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ మరోసారి తమ అభ్యర్థిగా బరిలో దింపింది. గత ఎన్నికల్లో సైతం సోనియా గాంధీపై దినేష్ ప్రతాప్ సింగ్ పోటీ చేసి ఓటమి పాలైన విషయం విధితమే.

# కేజ్రీవాల్ పిటిషన్‌ను వ్యతిరేకించిన ఈడీ



**న్యూఢిల్లీ:** ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కేమీ కాదని... ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని ఈడీ కోర్టుకు తెలిపింది. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ జారీ అంశంపై సుప్రీంకోర్టు రేపు ఉత్తర్వులు వెలువరించనుంది. అయితే బెయిల్ ఇవ్వడాన్ని ఈడీ వ్యతిరేకించింది. ఈ మేరకు ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ ఈరోజు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు.
ఎన్నికల ప్రచారం అనేది ప్రాథమిక, రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన హక్కేమీ కాదని పేర్కొన్నారు. తమకు తెలిసినంత వరకు ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడికి ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. చివరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికైనా సరే ఆ వెసులుబాటు లభించలేదన్నారు. గతంలో తాము సమన్లు జారీ చేసిన సమయంలోనూ కేజ్రీవాల్ ఇలాంటి కారణాలే చూపించినట్లు పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెల్లడించనుంది. ఈ క్రమంలో తాజాగా కేజ్రీవాల్ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ ఈడీ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఎన్నికల్లో ప్రచారం చేయడమనేది ప్రాథమిక హక్కు కాదని ఈడీ పేర్కొంది. కనీసం రాజ్యాంగపరమైన లేదా చట్టబద్ధమైన హక్కు కూడా కాదని వెల్లడించింది. ఇప్పటి వరకు ప్రచారం కోసం ఏ రాజకీయ నాయకుడికి బెయిల్ మంజూరు కాలేదని తెలిపింది. తన పార్టీ అభ్యర్థుల కోసం కేజ్రీవాల్‌ను జైలు నుంచి బయటకు పంపడం జనాల్లో తప్పుడు అభిప్రాయం ఏర్పడుతుందని అభిప్రాయ పడింది. అయితే కేజ్రీవాల్ పిటిషన్‌ను మంగళవారం విచారించిన సుప్రీంకోర్టు.. కేజ్రీవాల్ రాష్ట్ర ప్రజలచేత ఎన్నికైన ముఖ్యమంత్రి అని, ఆయన అలవాటు పడిన నేరస్థుడు కాదని పేర్కొంది. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయని, ఆయనకు మధ్యంతర బెయిల్ ఎందుకు ఇవ్వద్దని ప్రశ్నించింది. అంతేగాక ఒకవేళ ఈ కేసులో కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. సీఎం బాధ్యతల్లో అధికారిక విధులు నిర్వర్తించేందుకు అనుమతించబోమని ధర్మాసనం పేర్కొంది. బెయిల్‌పై విడుదలైతే ఫైళ్లపై సంతకాలు చేయొద్దని తెలిపింది. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు ఈ ఏడాది మార్చి 21న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు. తాము విచారణకు పిలిస్తే ఐదు రాష్ట్రాల ఎన్నికల పేరు చెప్పి విచారణకు గైర్హాజరయ్యారని తెలిపారు. గత మూడేళ్లలో 123 ఎన్నికలు జరిగాయని, సంవత్సరమంతా ఏదో చోట ఏదో ఎన్నిక జరుగుతూనే ఉంటుందని ఈడీ అధికారులు పేర్కొన్నారు. ప్రచారం కోసమే మధ్యంతర బెయిల్ ఇస్తే ఇక ఏ రాజకీయ నాయకుడినీ అరెస్ట్ చేయలేమని... జ్యుడీషియల్ కస్టడీలో ఉంచలేమని తెలిపారు.

# కలవరం ఎవరికో!



దేశ సార్వత్రిక ఎన్నికల సమరంలో గెలిచేదెవరు.. కేంద్రంలో అధికారం చేపట్టేదెవరు.. ఇప్పటికే మూడు విడతల్లో సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనేదానిపై తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి మూడు విడతల్లో పోలింగ్ తక్కువ నమోదైంది. బీజేపీకి ఈ మూడు విడతల్లో ఎదురుదెబ్బ తగిలిందని ఇండియా కూటమి ఆరోపిస్తుంటే.. ఎన్డీయే బలం గతంకంటే పెరిగింది.. ఇండియా కూటమికి గతంలో వచ్చిన సీట్లు రావంటూ బీజేపీ చెబుతోంది. ఈ క్రమంలో మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనే విషయంలో భిన్నమైన అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఈ మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగితేనే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని, రానున్న నాలుగు విడతల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ మినహా మిగతా చోట్ల ఇండియా కూటమికి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే అవకాశం లేనట్లు తెలుస్తోంది.

**ఇండియాకు ప్లస్ ఇవే..!**

మొదటి మూడు విడతల్లోనే కర్ణాటక, తమిళనాడు, కేరళలోని అన్ని స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ మూడు రాష్ట్రాల్లో కలిపి 87 స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి పక్షాలు ఎక్కువ సీట్లు గెలవగా.. ఎన్డీయే కూటమి కర్ణాటకలో మాత్రమే ప్రభావం చూపించింది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళలోని మొత్తం స్థానాలతో పాటు మహారాష్ట్రలో 48 స్థానాలకు గానూ 24 స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 112 స్థానాల్లో కాంగ్రెస్ ఇండియా కూటమి కనీసం వంద స్థానాలకుపైగా గెలుచుకోగలుగుతుందని అంచనా వేస్తున్నారు. కేరళ, తమిళనాడులో కలిపి 59 స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. మూడు విడతల్లో కలిపి దాదాపు 150 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి మరో నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో 100 నుంచి 120 స్థానాలు గెలుచుకుంటే అధికారంలోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు.

**ఎన్డీయే ధీమా..**

మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఉత్తరాఖండ్, యూపీలో బీజేపీ బలంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో 127 స్థానాలు ఉన్నాయి. వీటిలో వందకు పైగా గెలుస్తామని ఎన్డీయే నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమిళనాడులో ఎన్డీయే కూటమి 5 నుంచి 10 సీట్లు సాధిస్తుందని, కర్ణాటకలో 15కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది. మిగతా రాష్ట్రాల్లో ఓ 10 సీట్లు గెలిచినా.. 130 నుంచి 140 వరకు గెలుస్తామనే ధీమాలో ఎన్డీయే కూటమి నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. తరువాత నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో కనీసం 150 స్థానాల్లో గెలిచినా అధికారానికి ఢోకా లేదని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు.

**తరువాతి నాలుగు విడతలే కీలకం..**

నాలుగు, ఐదు, ఆరు, ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల జాబితాలో జార?ండ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే 54 స్థానాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలు ఉండగా.. ఇక్కడ టీడీపీతో కలిసి బీజేపీ పోటీచేస్తోంది. ఎన్డీయే కూటమికి ఏపీలో ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతుండగా డబుల్ డిజిట్ సాధిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నా.. కనీసం 6 నుంచి 7 స్థానాలు తప్పకుండా సాధిస్తామని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ లెక్కల ప్రకారం తక్కువలో తక్కువ తమకు 270 నుంచి 300 ఈజీగా వస్తాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఎవరి లెక్కలు ఒప్పు.. ఎవరి లెక్కలు తప్పు అనేది జూన్4న తేలిపోనుంది.

# జనసేనానికి అల్లు అర్జున్ మద్దతు

**'ఎక్స్' (ట్విటర్) వేదికగా పవన్ కల్యాణ్‌కు మద్దతు తెలిపిన బన్నీ**

**ఒక కుటుంబ సభ్యుడిగా ఎప్పుడూ తన మద్దతు జనసేన అధినేతకు ఉంటుందన్న ఐకాన్ స్టార్**

**పవన్ కోరుకున్నది సాధించాలని ఆకాంక్షిస్తూ అల్లు అర్జున్ ట్వీట్**



పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు సినీ పరిశ్రమకు చెందిన వారితో పాటు కుటుంబ సభ్యుల మద్దతు పెరుగుతోంది. ఈ క్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా జనసేనానికి తన మద్దతు ప్రకటించారు. ఎక్స్ (ట్విటర్) వేదికగా పవన్‌కు మద్దతు తెలుపుతూ బన్నీ ప్రత్యేకంగా ఓ ట్వీట్ చేశాడు. "మీ ఎన్నికల ప్రయాణానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. సేవ కోసం మీ జీవితాన్ని అంకితం చేయడాన్ని చూసి గర్విస్తున్నాను. ఒక కుటుంబ సభ్యుడిగా నా మద్దతు మీకు ఎప్పుడూ ఉంటుంది. మీరు కోరుకున్నది సాధించాలని ఆకాంక్షిస్తున్నా" అని అల్లు అర్జున్ ట్వీట్ చేశాడు. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఐకాన్ స్టార్ అభిమానులు కూడా పవర్ స్టార్‌కు మద్దతు తెలుపుతున్నారు. ఇక ఏపీలో ఎన్నికల ప్రచారానికి సమయం దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీల నేతలు జోరుగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు

## బాణసంచా ఫ్యాక్టరీలో ఘోర అగ్నిప్రమాదం...



తమిళనాడులోని విరుదు నగర్ జిల్లా శివకాశి వద్ద ఓ బాణసంచా ఫ్యాక్టరీలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. శ్రీ సుదర్శన్ ఫైర్ వర్క్స్ కంపెనీలో జరిగిన భారీ పేలుడు కారణంగా 8 మంది కార్మికులు మృత్యువాత పడ్డారు. అందులో ఐదుగురు మహిళలు ఉన్నారు. 12 మందికి తీవ్రస్థాయిలో కాలిన గాయాలయ్యాయి. టపాకాయల్లో నింపేందుకు రసాయన పదార్థాలు సిద్ధం చేస్తుండగా, ఒక్కసారిగా పీడనం పెరిగిపోవడంతో విస్ఫోటనం సంభవించింది. జిల్లా ఎస్పీ ఫిరోజ్ ఖాన్ అబ్దుల్లా ఈ ఘటనపై స్పందిస్తూ, ఈ కంపెనీకి లైసెన్స్ ఉందని వెల్లడించారు. రసాయన పదార్థాలను కలుపుతుండగా, ఒక్కసారిగా ఒత్తిడి పెరిగిపోయి పేలుడు సంభవించినట్టు భావిస్తున్నామని తెలిపారు. ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని వివరించారు. శివకాశి పట్టణం బాణసంచా కర్మాగారాలకు నెలవు. దేశంలోని అనేక ప్రాంతాలకు ఇక్కడ్నుంచి బాణసంచా సరఫరా అవుతుంది. అయితే, ఇక్కడి బాణసంచా ఫ్యాక్టరీల్లో గతంలో అనేక అగ్నిప్రమాదాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. భారతదేశ బాణసంచా రాజధానిగా పేరున్న శివకాశిలో అనేక కర్మాగారాలు సరైన భద్రతా ప్రమాణాలు పాటించడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దానికితోడు సరైన శిక్షణ లేకుండానే కార్మికులను నియమించుకోవడం, వారికి రసాయన పదార్థాల పట్ల ఎలాంటి అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాలకు దారితీస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫైర్ సేఫ్టీ నిపుణుడు డాక్టర్ వి.శ్రీరామ్ స్పందిస్తూ, శివకాశిలో జరిగిన పేలుడు ఘటనల్లో 99 శాతం మానవ తప్పిదం వల్ల జరిగినవేనని వెల్లడించారు.

## పద్మవిభూషణ్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నాడు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గురువారం 'పద్మ' పురస్కారాల ప్రదానోత్సవం జరుగుతుంది. ఈ ఏడాది జనవరి 25న ప్రకటించిన 132 మందికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేస్తున్నారు. అయితే నేడు పద్మ విభూషణ్ అవార్డులను ప్రదానం చేయగా.. టాలీవుడ్ అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారాన్నిఅందుకున్నాడు. సినీ రంగంలో చిరంజీవి చేసిన సేవలకుగాను ఈ అవార్డు వరించింది. ఇక ఈ వేడుకలో చిరంజీవి భార్య సురేఖతో పాటు తనయుడు రామ్ చరణ్, కోడలు ఉపాసన ఉన్నారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది.

## పెద్దసంఖ్యలో యువత ఉపాధి పొందుతోంది




దేశంలో పెరుగుతున్న నిరుద్యోగంపై విపక్షాలు, విధాన నిర్ణేతల నుంచి మేథావుల వరకూ ఆందోళన వ్యక్తం చేస్తుంటే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రం నిరుద్యోగ సమస్యపై భిన్నంగా స్పందించారు. యువత ఉద్యోగాలు లేక సతమతమవుతుంటే ఆర్థిక మంత్రి మాత్రం అంతా బాగానే ఉందని చెబుతున్నారు. గత పదేండ్లలో ప్రధాని నరేంద్ర మోదీ పది లక్షల మందికి రోజ్‌గార్ మేళా ద్వారా నియామక పత్రాలు అందచేయలేదా అని ఆమె ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మలా సీతారామన్ గురువారం జార?ండ్‌లో విలేకరులతో మాట్లాడారు. పెద్దసంఖ్యలో ప్రజలు ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా తమ వ్యాపారాలకు రుణం తీసుకుని తమ కాళ్ల మీద తాము నిలబడలేదా అని నిలదీశారు. ఇవాళ దేశంలో పలు సోలార్ పార్క్‌లు వచ్చాయని, వీటిలో పెద్దసంఖ్యలో యువత ఉపాధి పొందుతోందని ఆమె వివరించారు.

## మూడు దశల పోలింగ్‌తో ఫలితాల తీరు పసిగట్టిన మోదీ



లోక్‌సభ ఎన్నికల్లో తొలి మూడు దశల పోలింగ్ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీకి పరిస్థితి అర్ధమైందని ఎన్సీపీ-ఎస్సీపీ చీఫ్ శరద్ పవార్ అన్నారు. మూడు దశల పోలింగ్‌లో ప్రతికూల పవనాలను మోదీ పసిగట్టారని అందుకే ఆయన ప్రచార పర్వంలో మార్పు కనిపిస్తోందని చెప్పారు. మహారాష్ట్రలో ఎంవీఏ కూటమికి 30 నుంచి 35 స్థానాలు లభిస్తాయని పవార్ ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని సతారాలో పవార్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక్‌సభ పోరులో కాషాయ పార్టీకి భంగపాటు తప్పదని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎంవీఏ అభ్యర్థులు మంచి మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కాషాయ కూటమికి ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదని జోస్యం చెప్పారు. మత రాజకీయాలతో బీజేపీ దేశ ప్రజల్లో విభజన వాదాన్ని లేవనెత్తుతోందని పవార్ దుయ్యబట్టారు.

# కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాలి..

-మొదటి పేజి తరువాయి

బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ సాధించుకోవాలంటే పార్లమెంట్‌లో మనం శాసించే పరిస్థితి ఉండాలన్నారు. 17 ఎంపీలను గెలిపించాలన్నారు. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు కలిసి కేసీఆర్ పార్టీ తెలంగాణలో 17 సీట్లు గెలిచినా.. ఢిల్లీలో బిల్లు పాస్ కావాలంటే 272 మంది మద్దతు ఉండాలి కదా..? తెలంగాణ ఎలా తెస్తాడు అని హేళన చేశారు. కానీ 2004లో ఐదుగురు ఎంపీలు గెలిచారు. కేసీఆర్ ఢిల్లీకి పోయి 32 పార్టీలకు చెందిన 272 మంది ఎంపీలను ఒప్పించి 2014లో కేసీఆర్ తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు.

కాంగ్రెస్ , బీజేపీ ఎంపీలు.. రాహుల్ గాంధీ, మోదీ చెప్పింది చేస్తారు. తెలంగాణ గురించి దమ్మున్న నాయకులే కొట్లాడుతారు. జూన్ 2వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసి తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతం అయితే.. హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. ఒక్క చిన్న పని కూడా చేసుకునేందుకు అవకాశం ఉండదు. మోరీ, నాలా నిర్మించాలన్నా, రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి పోయి అడగాలి. కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదనను అడ్డుకోవాలంటే గులాబీ జెండా పార్లమెంట్‌లో ఎగరాలి. రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కేటీఆర్ పేర్కొన్నారు.

**కేసీఆర్‌తో బీజేపీ ఆటలు సాగలేదు.. సాగవు కూడా**

: తెలంగాణలో కేసీఆర్‌తో బీజేపీ ఆటలు సాగలేదు.. సాగవు



కూడా.. ప్రాంతీయ శక్తులు బలంగా ఉండడం వల్ల ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, జార?ండ్ లాంటి రాష్ట్రాల్లో మోదీ ఆటలు సాగలేదని కేటీఆర్ పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మాట్లాడారు.

ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లో ఉండే పేదల రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఆలోచనలో బీజేపీ ప్రభుత్వం ఉంది. అవసరమైతే రాజ్యాంగాన్ని తీసిపాడేయాలని ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్లు ఉండాలంటే బీఆర్ఎస్ గెలవాలి. ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలను బీజేపీ పడగొట్టి.. అధికారం చేజిక్కించుకుంది. కేసీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేశారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని, జార?ండ్‌లో, తమిళనాడులో, ఢిల్లీలో కూడా ప్రభుత్వాలను పడగొట్టాలని ప్రయత్నం చేశారు. కేసీఆర్, కేజ్రీవాల్, మమత, హేమంత్ సోరెన్, స్టాలిన్ లాంటి నాయకుల వద్ద బీజేపీ ఆటలు సాగలేదు. ప్రాంతీయ శక్తులు బలంగా ఉండడం వల్లే మోదీ ఏం చేయలేకపోయారు. మోదీతో కొట్లాడే దమ్ము రాహుల్ గాంధీకి లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఈ పదేండ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు ఒక్క పని కూడా చేయలేదు. దవాఖానా, గుడి కట్టలేదు. పరిశ్రమలు కూడా తేలేదు. ఓటు ఎందుకు వేయాలంటే రామ మందిరం కట్టామని చెబుతున్నారు. మతం పేరు మీద రాజకీయాలు చేస్తున్నారు. రాముడు రాజధర్మం పాటించమని చెప్పారు. హిందువైనా, ముస్లిం అయినా ఒకటే తీరుగా చూడాలి. అదే విధంగా తెలంగాణ గుజరాత్‌ను కూడా ఒకటే తీరుగా చూడాలి. హైదరాబాద్‌కు వరద వస్తే ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు. అదే గుజరాత్‌కు వరద వస్తే వెయ్యి కోట్లు సాయం చేసిండు. వాట్సాప్‌లో రామమందిరం, అయోధ్య ఫొటోలు రాగానే ఆగం కావొద్దు. కేసీఆర్ యాదాద్రి కట్టలేదా..? మరి కేసీఆర్ యాదాద్రిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయలేదు కదా..? ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేని మోదీకి ఎందుకు ఓటేయాలి..? కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. మరి ఈటల రాజేందర్‌కు ఎందుకు ఓటేయాలి..? అని కేటీఆర్ నిలదీశారు.

# కులగణన చేస్తాం...

-మొదటి పేజి తరువాయి

అంటే నెలకు రూ.8500 వస్తాయన్నారు. దీంతో పేదల జీవితాలు మారిపోతాయని పేర్కొన్నారు. ఈ పథకంతో భారత దేశ ఆర్థిక వ్యవస్థ జంప్ అవుతుందని జోస్యం చెప్పారు. ప్రధా ని మోదీ ఈ పదేళ్లలో ఎంత అయితే కోటీశ్వరులకు ఇచ్చా రో తాము అంతేమొత్తాన్ని పేదలకు పంచుతామని తెలిపారు.

**రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయి**

రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయన్నారు. స్వాతంత్ర్యం, రాజ్యాంగం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, బయటపారేస్తామని అంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగానికి ముందు దేశంలో పేదలకు ఎలాంటి హక్కులు లేకుండా ఉండేదన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలు, దళితుల హక్కులను రాజ్యాంగం రక్షిస్తోందని పేర్కొన్నారు. రెండు సిద్ధాంతాల మధ్య ప్రస్తుత ఎన్నికలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని... మరెవరినీ రాజ్యాంగాన్ని రద్దు చేయనీయదని హామీ ఇచ్చారు. మీకు దక్కిన హక్కు



రాజ్యాంగం వల్ల వచ్చిందనని సభకు వచ్చినవారిని ఉద్దేశించి అన్నారు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ రాజ్యాంగం ద్వారా వచ్చినవే అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థను పెంచి పోషిస్తున్నారన్నారు. రిజర్వేషన్లను తొలగించేందుకు మోదీ ప్రైవేటైజేషన్ చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో కేవలం 2 శాతం ఉన్న వాళ్ల చేతిలో సంపద ఉందన్నారు. ప్రధాని మోదీ దేశంలోని విమానాశ్రయాలను, పోర్టులను అదానీపరం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటే మేం 50 శాతానికి పైగా పెంచుతామని చెబుతున్నామన్నారు. తన పదేళ్ల కాలంలో మోదీ 25 మందిని ట్రిలియనీర్లుగా తయారు చేశారన్నారు.

**పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తాం**

మోదీ దేశంలోని యువతను నిరుద్యోగులుగా మార్చారని ఆరోపించారు. అదానీ కోసం పెద్ద నోట్ల రద్దు చేశారన్నారు. నరేంద్ర మోదీ రైతులను వేధించారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే మొదట చేసే పని రైతు రుణమాఫీ అని హామీ ఇచ్చారు. తెలంగాణలో పంద్రాగస్ట్‌లోగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ మీ కోసం ప్రభుత్వం పని చేస్తోందని... ఢిల్లీలో తాను సైనికుడిలా పని చేస్తానన్నారు. ద్వేషపు బజారులో ప్రేమ దుకాణాన్ని తెరవడానికే తాము వచ్చామన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా

'దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం అడుక్కునే బిచ్చగాళ్లలాగా (మీరు)... రాముడినో, హనుమంతుడినో వాడుకుంటున్నారంటే మిమ్మల్ని ఆ దేవుడు కూడా క్షమించడని చెప్పి బీజేపీవాళ్లకు చెబుతున్నా' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీకి రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ, బోనాల పండుగలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. మన తాతలు, తండ్రులు ఈ పండుగలు చేయలేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ వయస్సు మీద పడిందని... ఇప్పటికైనా ఆయన బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ప్రజలు ఆయనను బండకేసి కొట్టారని, తిరస్కరించారని... ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదన్నారు. మెదక్ నుంచి నీలం మధును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మధును గెలిపిస్తే మెదక్ ప్రాంతానికి మేలు జరుగుతుందన్నారు. ఈ పదేళ్లలో మోదీ మనకు ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమేనని ఎద్దేవా చేశారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. 1980లో మెదక్



నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించి... ప్రధాని అయ్యారని గుర్తు చేశారు.

ఇందిరాగాంధీ ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. బీహెచ్ఈఎల్, ఇతర పరిశ్రమలు వచ్చినట్లు తెలిపారు. గత పాతికేళ్లుగా మెదక్ లోక్ సభ స్థానం బీఆర్ఎస్, బీజేపీ చేతిలో నలిగిపోయిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మల్లన్న సాగర్ కోసం భూములు గుంజుకున్నారని మండిపడ్డారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు, వెంకట్రామిరెడ్డిలు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. కరీంనగర్ నుంచి వెంకట్రామిరెడ్డిని తీసుకువచ్చి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారన్నారు.

**అమిత్ షా నన్ను భయపెట్టాలనుకుంటున్నారు**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనను భయపెట్టాలని చూస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సీబీఐ, ఈడీ, ఐటీలను ప్రయోగించినట్లు తనపై ఢిల్లీ పోలీసులను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. చేతిలో అధికారం ఉందని వేధింపులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా చేయాలనుకుంటే కోర్టులు ఉన్నాయన్నారు. ఈ మేరకు ఆయన ఏఎన్ఐతో మాట్లాడారు. 'అమిత్ భాయ్ నన్ను బెదిరించాలని చూస్తున్నారు. ఏదైనా రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా లేదా ఆ పార్టీ నాయకుడికి వ్యతిరేకంగా మార్ఫింగ్ వీడియోను విడుదల చేస్తే వారు ఫిర్యాదు చేయాలి. కానీ ఇక్కడ ఎంహెచ్ఏ ఫిర్యాదు చేసింది. అంటే బీజేపీ నేతలు ఈడీ, సీబీఐ వలె ఢిల్లీ పోలీసులను ఉపయోగించుకుంటున్నారు. ఇప్పుడు వారు ఏం చేస్తారో చేయనీయండి. కోర్టులు ఉన్నాయి. నేను నా ట్విట్టర్ అకౌంట్ వివరాలు ఇచ్చాను' అని రేవంత్ రెడ్డి ఏఎన్ఐతో అన్నారు.

## శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**శామ్ పిట్రోడా రాజీనామా చేయడం కాదని... కాంగ్రెస్ ఆయనను బహిష్కరించాలన్న లక్ష్మణ్**

**కాంగ్రెస్ పార్టీ విధానపరమైన ఆలోచనలను శామ్ పిట్రోడా బయటపెట్టారని వ్యాఖ్య**

**కాంగ్రెస్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్**

ఈశాన్య భారతీయులు చైనీయుల్లా, పశ్చిమవాసులు అరబ్బుల్లా, దక్షిణాదివారు ఆఫ్రికన్లలా, ఉత్తరాదివారు వైట్స్‌లా కనిపిస్తారన్న కాంగ్రెస్ పార్టీ మాజీ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై బీజేపీ రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. పిట్రోడా రాజీనామా చేయడం కాదని... కాంగ్రెస్ ఆయనను బహిష్కరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానపరమైన ఆలోచనలను శామ్ పిట్రోడా బయటపెట్టారన్నారు. పిట్రోడాతో పాటు అధిర్ రంజన్ వ్యాఖ్యలను వ్యక్తిగతం అని కొట్టిపారేయలేమన్నారు. వారి వ్యాఖ్యలకు గాను కాంగ్రెస్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దక్షిణ భారతదేశాన్ని ప్రత్యేక దేశంగా ప్రకటించాలని కొందరు కాంగ్రెస్ నేతలు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ ప్రభుత్వమే

-మొదటి పేజి తరువాయి



గెలిపించాలని ఆయన కోరారు. గురువారం నాంపల్లి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. జైన్‌మందిర్ తాళ్లగడ్డ వద్ద ప్రారంభమైన ప్రచార యాత్ర శారదనగర్, నవోదయకాలనీ, హుడాకాలనీ, శ్రీరామ్‌నగర్, రేతిబౌలి, మిలాన్ టాకీస్, కుమ్మరవాడి మీదుగా ఇందిరానగర్, బోయగూడ కమాన్, బజార్‌ఘాట్, గోకుల్ నగర్, గోల్కొండ హోటల్, పెన్షన్ ఆఫీస్, శ్రీరామ్‌టెంపుల్, హైమద్‌నగర్ వరకు సాగింది. యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ శాతాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం

-మొదటి పేజి తరువాయి

ఎదుర్కొంటున్నట్లు అమిత్ షా చెప్పారు. ఈ నేపథ్యంలో బీజేపీకి రాష్ట్రంలో పది సీట్లు ఇస్తే ముస్లింల రిజర్వేషన్ తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇస్తామని అన్నారు. అంతేకాదు రాష్ట్రంలో రాహుల్ బాబా ఇచ్చిన రుణమాఫీ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ వాగ్దానాలు ఎప్పటికీ అమలు చేయదని, కానీ ప్రధాని మోదీ చెప్పింది తప్పక అమలు చేస్తారని హోం మంత్రి పేర్కొన్నారు. అంతేకాదు ఇప్పటికే వాగ్దానం చేసినట్లుగానే ప్రధాని మోదీ రామ మందిర నిర్మాణం చేయించి చూపించారని అమిత్ షా గుర్తు చేశారు. ఖర్గే చెప్పినట్టుగా రాజస్థాన్, తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌కు ఏమి సంబంధమని ఎద్దేవా చేశారు. ఆర్టికల్ 370ని తొలగించి కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం ఎగరేలా చేశామని షా అన్నారు. మోదీ ఉగ్రవాదం, తీవ్రవాదం వంటి వాటిని రూపుమాపి మావోయిస్టు సిద్ధాంతాలు లేకుండా చేస్తున్నారని హోంమంత్రి పేర్కొన్నారు. అసలు తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓవైసీని నిలువరించగలవా అని షా ప్రశ్నించారు. ఈ క్రమంలో ఏబీసీ అనే పదాలకు కొత్త అర్థాలు చెప్పారు. ఏ అంటే అసదుద్దీన్, బీ అంటే బీఆర్ఎస్, సీ అంటే కాంగ్రెస్ అని అమిత్ షా వెల్లడించారు. ఈ పార్టీలు గతంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని కూడా నిర్వహించలేదని హోం మంత్రి ప్రస్తావించారు. ఇలాంటి పార్టీలను ప్రజలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు.

## అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో భయం..భయం...

**ఒకవేళ అనుకున్న ఫలితాలు రాకపోతే అధిష్టానం నుంచి చివాట్లు తప్పవనే ఆందోళన**

**ఇన్ చార్జులుగా ఉన్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు సీరియస్‌గా క్యాంపెయిన్**

**ఎన్నికల ప్రచారం తీరుపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులతో కేసీ వేణుగోపాల్ జూమ్ మీటింగ్**

**ఇన్‌చార్జులుగా ఉన్న స్థానాల్లో అభ్యర్థులు గెలిస్తే పదవులు దక్కుతాయని, ఓడితే ఉన్న పదవులు ఊడుతాయనే సంకేతాలను అధిష్టానం ఇచ్చినట్టు చర్చ**

**హైదరాబాద్ :** పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్ చార్జులుగా ఉన్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు సీరియస్‌గా క్యాంపెయిన్ చేస్తున్నారు. ఒకవేళ అనుకున్న ఫలితాలు రాకపోతే అధిష్టానం నుంచి చివాట్లు తప్పవనే ఆందోళన వారిలో కనిపిస్తున్నది. రెండురోజుల క్రితం కేసీ వేణుగోపాల్ ఎన్నికల ప్రచారం తీరుపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేయడంతో, సదరు లీడర్లలో కదలిక వచ్చినట్టు తెలుస్తున్నది. ఈనెల 10,11 తేదీల్లో ఏఐసీసీ నేతలు రాహుల్, ప్రియాంక గాంధీ రాష్ట్రానికి రానున్నారు. దీంతో వారు పాల్గొనే సభలు, రోడ్డుషోల విజయవంతానికి ప్రత్యేక దృష్టిపెట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపోటములు మంత్రులు, ఎమ్మెల్యేలకు చాలెంజ్‌గా మారాయి. ఇన్‌చార్జులుగా ఉన్న స్థానాల్లో అభ్యర్థులు గెలిస్తే పదవులు దక్కుతాయని, ఓడితే ఉన్న పదవులు ఊడుతాయనే సంకేతాలను అధిష్టానం ఇచ్చినట్టు చర్చ జరుగుతున్నది. ఈ విషయాన్ని గ్రహించిన కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు తమ సొంత ఎన్నికల కంటే ఎక్కువ సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.ప్రధానంగా గట్టి పోటీ ఉన్న సెగ్మెంట్లలో పార్టీ అభ్యర్థి విజయం కోసం పలు రకాలు వ్యూహాలను అమలు చేసేందుకు రెడీ అయ్యారు. ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం చేయని ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల్లో పర్యటించేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. అలాగే పోల్ మేనేజ్మెంట్‌పై కూడా దృష్టి పెట్టినట్టు తెలుస్తున్నది. ఏ విధంగా పోల్ మేనేజ్మంట్ చేయాలో తమ కేడర్‌కు ఇప్పటికే దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఈనెల 10, 11 తేదీల్లో రాష్ట్రానికి రాహుల్, ప్రియాంక రానున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సభలు, రోడ్డు షోల సక్సెస్ కోసం ప్లాన్ చేస్తున్నారు.తమ సొంత నియోజకవర్గాల్లో ఓటింగ్‌పై మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువ ఫోకస్ పెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమకు వచ్చిన ఓట్ల కంటే లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు రాబట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఒకవేళ తక్కువ ఓట్లు వస్తే, హైకమాండ్ నుంచి చివాట్లు తప్పవనే ఆందోళన వారిలో కనిపిస్తున్నది. అందుకని నియోజకవర్గంలోని పలు వర్గాలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లు రాబట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలోని మైనార్టీ ఓటు బ్యాంకును ఆకర్షించేందుకు కాంగ్రెస్ లీడర్లు ప్రయత్నాలు చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో మంత్రులు, ఎమ్మెల్యేల కదలికలపై కాంగ్రెస్ అధిష్టానం ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకుంటున్నది. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికలను సీరియస్ గా తీసుకోవడం లేదని ఫిర్యాదులు వెళ్లాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ సీరియస్‌గా క్లాస్ తీసుకున్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. పోలింగ్ ముగిసేవరకు లీడర్ల ప్రచారం, పోల్ మేనేజ్మెంట్‌పై కూడా అధిష్టానం ఫోకస్ పెట్టినట్టు తెలుస్తున్నది.

## ట్రాఫిక్ రూల్స్ పై ఈ పిల్లల అవగాహన అభినందనీయం

**'ఎక్స్' వేదికగా ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల వీడియోను షేర్ చేసిన టీఎస్ ఆర్టీసీ ఎండీ**

**పిల్లల్లో తల్లిదండ్రులు, టీచర్లు సామాజిక స్పృహ నింపాలని సూచన**

**యువత ర్యాష్ డ్రైవింగ్ కు పరోక్షంగా వారి తల్లిదండ్రులే కారణం అవుతున్నారని కామెంట్**

టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ తరచూ తన 'ఎక్స్' ఖాతాలో వీడియోలు పోస్ట్ చేస్తుంటారు. తాజాగా ఆయన గురువారం తన 'ఎక్స్' ఖాతాలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేలా ఓ ప్రభుత్వ పాఠశాల పిల్లలు రూపొందించిన వీడియోను నెటిజన్లతో పంచుకున్నారు. 'చిన్నతనంలో ట్రాఫిక్ రూల్స్ పై ఈ పిల్లలు అవగాహన కల్పిస్తోన్న తీరు అభినందనీయం. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల జరిగే అనర్థాల గురించి ఒక్కొక్కటిగా పిల్లలకు అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు, టీచర్స్ వారిలో సామాజిక స్పృహను నింపాలి' అని ఆ వీడియో కింద సజ్జనార్ కామెంట్ పోస్ట్ చేశారు. ఈ వీడియోను కేంద్ర రోడ్డు రహదారుల మంత్రిత్వ శాఖకు ట్యాగ్ చేశారు. అలాగే రోడ్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ అనే పదాలతో హ్యాష్ ట్యాగ్ లను జత చేశారు. ఈ వీడియోలో ముందుగా ఫోన్ చూస్తూ రోడ్డు దాటడం, జీబ్రా క్రాసింగ్ పైన కాకుండా దానికి కొంచెం ముందు నుంచే రోడ్డు దాటడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను పిల్లలు కళ్లకు కట్టినట్లు చూపారు. అదే ఒకవేళ రోడ్డు దాటేందుకు జీబ్రా క్రాసింగ్ మీద నడుస్తూ వాహనదారుడికి చేయి చూపిస్తే ప్రమాదాలు జరగకుండా ఎలా ఉంటాయో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఆ తర్వాత రెడ్ సిగ్నల్ పడినప్పుడు ఓవైపు పాదచారులు రోడ్డు దాటుతున్నా ఆగకుండా వాహనాన్ని పోనివ్వడం ఎంత ప్రమాదానికి దారితీస్తుందో విద్యార్థులు తెలియజేశారు. రెడ్ సిగ్నల్ పడ్డప్పుడు ఆగి గ్రీన్ సిగ్నల్ వచ్చాక వాహనదారులు ముందుకు కదిలితే ఎంత సురక్షితంగా గమ్యం చేరొచ్చో విద్యార్థులు నటించి చూపారు. అలాగే హెల్మెట్ ధరించకుండా ప్రమాదానికి గురైతే లేదా హెల్మెట్ ధరించినప్పుడు ప్రమాదం జరిగితే ఎలా క్షేమంగా బయటపడొచ్చో స్టూడెంట్స్ చూపారు. వీడియోలో చివరగా సెల్ ఫోన్ డ్రైవింగ్ ఎంత ప్రమాదకరమో విద్యార్థులు చూపించారు. రోడ్లపై యువత చేస్తున్న స్టంట్ల గురించి బుధవారం పోస్ట్ చేసిన ఓ వీడియోలో సజ్జనార్ తెలియజేశారు.

# సంపాదకీయం

## కాంగ్రెసుకు హామీలు కలిసి వచ్చేనా!

కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు ఉంచిన హామీలు, వాగ్దానాలు కలిసి వచ్చేనా! అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా.. ఎటు వైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తున్నది.కేంద్రంలో పదేళ్ళుగా అధికారంలో ఉన్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిని ఐదు న్యాయ హామీలు విజయతీరం వైపు నడిపిస్తాయా! హామీలు ఏమేరకు ఫలితాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాల పట్ల ఒకింత ప్రజల నుంచి సానుకూలత వ్యక్తమవుతున్నప్పటికీ భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మలుచుకుంటుందా అన్న ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి. 'ఇండియా' కూటమిలో అనేక రాజకీయ పక్షాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ పలు హామీలతో పాటు 'యువ న్యాయం', 'నారీ న్యాయం', 'రైతు న్యాయం', 'శ్రామిక న్యాయం', 'సామాజిక న్యాయం' వుంటి ఐదు గ్యారంటీలను ప్రకటించింది. సిపిఐ, సిపిఐ (ఎం), ఆర్‌జెడి, సమాజ్‌వాజ్ పార్టీ, డిఎంకె, నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ, శివసేనా, నేషనల్‌లిస్టు కాంగ్రెస్ పార్టీ, జార?ండ్ ముక్తి మోర్చా వంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీతో జతకట్టి లోక్‌సభ ఎన్నికలు 2024 పోటీ పడుతున్నాయి. 'ఇండియా' కూటమిలో ఉన్న పార్టీలు వేరువేరుగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీతో పలు పార్టీలు పొత్తు పెట్టుకోగా, మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో జతకట్టకుండా ఆయా పార్టీలు ఎన్నికల గోదాలో తలపడుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీల ప్రభావంచూపి విజయాన్ని ఏమేరకు అందిస్తాయన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. 'ఇండియా' కూటమిలోని భాగ్యస్వామ్య పక్షాలు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ఓటర్లు ఆదరిస్తారా! కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారంటీలతో పాటు ఇతర హామీల వైపు మొగ్గు చూపుతారా అన్న అంశాలు గట్టిగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ఒక్కసారి పరిశీలిద్దాం. 'సమన్యాయం' గ్యారంటీలో జనగణనతో పాటు ఆర్థిక, సామాజిక అంశాలతో కూడిన కులగణన, రిజర్వేషన్ హక్కు, రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు రిజర్వేషన్ 50% మించకూడదనే పరిమిత తొలగింపు ఎస్‌సి, ఎస్‌టిలకు ఉపప్రణాళిక, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల జనాభా ప్రాతిపదికన వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు, జల్, జంగల్, జమీన్ కై చట్టపరమైన హక్కులు అమ లు, గిరిజన, ఆదివాసీ సమస్యల ను సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చింది. 'రైతు సమన్యాయం'లో స్వామినాథన్ కమిటీ సిఫారస్‌లను అనుసరించి పంటలకు మద్దతు ధర చట్టబద్ధత, రుణమాఫీ కమిషన్ ఏర్పాటు చేసి రుణమాఫీ కోసం కృషి పంట నష్టం జరిగిన రైతులకు పంటల బీమా పథకం ద్వారా 30 రోజుల్లో పరిహారం. రైతులకు లాభసాటి స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులు, ఎగుమతులు, దిగుమతులు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ భరోసానిచ్చింది. 'కార్మిక న్యాయం' ఆరోగ్య హక్కు చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత వైద్య పరీక్షలు, మందులు, ఆపరేషన్‌తో కూడిన ఆరోగ్య రక్షణ, కనీస వేతనం రోజుకు రూ. 400 చొప్పున జాతీయ ఉపాధి పథకం అమలు, పట్టణ ప్రాంతాల కార్మికులకు ఉపాధి చట్టం హామీ, అసంఘటిత కార్మికులకు జీవితభద్రత ప్రమాద బీమా వర్తింపు, కీలక ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు విధానం రద్దు చేస్తామని స్పష్టమైన హామీలను ఓటర్లు ముందు ఉంచింది. 'యువ న్యాయం' కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 30 లక్షల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, విద్యావంతులైన యువకులకు నెలకు రూ. 8,500 చొప్పున సంవత్సరానికి లక్ష రూపాయలు ఉపకార వేతనం, అన్ని ప్రవేశ పరీక్షల లీకేజీలను అరికట్టేందుకు కొత్త చట్టం, కార్మికులకు సామాజిక భద్రతతో కూడిన అనువైన పరిస్థితులు ఏర్పాటు, యువకిరణాల పేరిట రూ. 5 వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని మరో హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. 'మహిళ న్యాయం' పేరిట పేద మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 50% రిజర్వేషన్లు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, కార్మికుల వేతనాల పెంపు, ప్రతి గ్రామంలో మహిళల రక్షణ కోసం మహిళ అధికారిని నియమిస్తాం. ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గృహవసతి కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మరో గ్యారంటీని ఓటర్ల ముందు ఉంచింది. కాగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఐటిఐఆర్ ప్రాజెక్టు పునర్ ప్రారంభం,విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, హైదరాబాద్ ఐఐఎం, పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, దక్షిణ భారత దేశంలో నీతిఆయోగ్ కార్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటు, నూతన ఎయిర్‌పోర్టులు, మణుగూరు, రామగుండం నూతన రైల్వే నిర్మాణం, నాలుగు సైనిక పాఠశాలల ఏర్పాటు, నవోదయ విద్యాలయ సంస్థల సంఖ్య పెంపు, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఏర్పాటు, నేషనల్ ఏవియేషన్ యూనివర్శిటీ ఏర్పాటు, 73, 74 రాజ్యాంగ సవరణ క్రింద కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయతీలకు బదిలీ చేయడం, ప్రతి ఇంటికీ సౌరశక్తి సరఫరా, హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, హైదరాబాద్ బెంగళూరు కారిడార్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రీయల్ కారిడార్, సింగరేణి కారిడార్ ఏర్పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం సమ్మక్క సారక్క జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని ప్రత్యేక హామీలను తెలంగాణ ప్రాంతానికి కురిపించింది. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎంత వరకు ఫలిస్తాయన్న విషయం జూన్ 3న తేలనున్నది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం తాము ఓటర్ల ముందు ఉంచిన హామీల పట్ల సానుకూలత వ్యక్తం చేస్తారన్న విశ్వాసంతో ఉంది.

# వియత్నాం విజయానికి స్ఫూర్తి

ప్రపంచంలో అగ్రరాజ్యమైన అమెరికాతో 20 ఏళ్లు పోరాటం చేసి, ఎదురే లేదనుకుని విర్రవీగిన అమెరికా మెడలు వంచి విజయం సాధించిన దేశం వియత్నాం. అమెరికాపై సాధించిన విజయం తర్వాత వియత్నాం అధ్యక్షుడిని ఒక విలేకరి ఇలా ప్రశ్నించాడు. "మీరు అమెరికాను ఎలా ఓడించారో ఎవరికీ అంతుబట్టడం లేదు" అని. ఆ విలేకరి అడిగిన ప్రశ్నకు వియత్నాం అధ్యక్షుడు చెప్పిన సమాధానం... "శక్తివతంమైన అమెరికాను ఓడించడానికి నేను గొప్ప దేశభక్తిగల భారతీయ రాజు చరిత్రను చదివాను.... ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది యుద్ధనీతి, ప్రయోగాలతో విజయం సాధించాం" అని అన్నాడు. ఎవరా భారతీయ రాజు? అని విలేకరి అడిగితే వియత్నాం అధ్యక్షుడు లేచి నిలబడి ఆయనే రాజస్థాన్‌లోని "మేవాడ్ వీరుడు మహారాజు రాణా ప్రతాప్ సింగ్" అని గర్వంగా ప్రకటించాడు. మహారాణా ప్రతాప్ సింగ్ పేరు చెప్పేటప్పుడు అతడి కళ్లల్లో వీరత్వం తొణికిస లాడింది. "అలాంటి రాజు మా దేశంలో జన్మించి ఉంటే మేము ఈ ప్రపంచాన్నే జయించే వారమని" అన్నాడు. కాలక్రమంలో వియత్నాం అధ్యక్షుడు చనిపోయిన తర్వాత అతడి సమాధి మీద "ఇది మహారాణా ప్రతాప్ యొక్క శిష్యుడిదని" రాశారు. కొన్నేళ్లకు వియత్నాం విదేశాంగమంత్రి భారత పర్యటనకి రావడం జరిగింది. దేశంలోని గొప్పవారికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఆయనకు మొదట గాంధీ సమాధి చూపించారు. ఆ తర్వాత ఎర్రకోట ఇలా చూపించే టప్పుడు... వియత్నాం మంత్రి మహారాణా ప్రతాప్ సమాధి ఎక్కడ? అని ప్రశ్నించాడు. ఆ మంత్రి ప్రశ్నకు ఆశ్చర్య పోయిన భారత అధికారి ఉదయపూర్‌లో ఉందని తెలిపాడు. ఆయన ఉదయ్‌పూర్ వెళ్లి సమాధిని దర్శించి, అక్కడ నుంచి "పిడికిడు మట్టిని" తీసుకొని తన బ్యాగ్‌లో వేసుకున్నాడు. దీన్ని గమనించిన భారత అధికారి మట్టిని బ్యాగ్‌లో ఎందుకు పెట్టు కున్నారని అడిగాడు.... ఇదే మట్టి దేశ భక్తులైన వీర పుత్రులకు జన్మనిచ్చింది... అందుకే దీన్ని తీసుకెళ్లి మాదేశం మట్టిలో కలుపుతాను. ఇలాంటి రాజు ప్రేరణతో అక్కడ కూడా దేశభక్తులు జన్మిస్తారని.... మహారాణా ఈ దేశమే కాదు ప్రపంచం గర్వించదగ్గ రాజని" అన్నాడు. రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 1540 మే 9 (జ్యేష్ఠ శుక్ల తదియ) రాజస్థాన్‌లోని కుంబల్‌లో జన్మించాడు. 1568లో మేవాడ్ పాలకుడిగా బాధ్యతలు చేపట్టిన మహారాణా 1597 వరకు పరిపాలించాడు. గొప్ప చక్రవర్తిగా చరిత్రకారులు పేర్కొన్న అక్బర్ ఆ సమయంలో ఢిల్లీ సింహాసనాన్ని పాలిస్తున్నాడు. స్వాతంత్రం, ఆత్మ గౌరవం కోసం నిరంతరం మొఘలులతో పోరాటం చేస్తూ రాణా ప్రతాప్ ఏనాడు తల వంచలేదు. మహారాణా ప్రతాప్ ఒకసారి తలదించి, తన కాళ్లమీద పడితే సగం హిందూస్థాన్‌కు రాజును చేస్తానని అక్బర్ ప్రతిపాదిస్తే, దాన్ని తుచ్ఛమైందిగా తిరస్కరించాడు. ఒకసారి భారత్ పర్యటన కోసం అబ్రహాం లింకన్ సిద్దమవు తుండగా తన తల్లిని తిరిగి వచ్చే టప్పుడు ఏమి తీసుకు రావాలని అడిగాడు. దానికి ఆమె రాజస్థాన్‌లోని "మేవాడ్ నుంచి పిడికెడు మట్టి తీసుకురా", అక్కడి రాజు ఎంత విశ్వస పాత్రుడిగా ఉండే వాడంటే సగం దేశాన్ని ఇస్తామని ప్రలోభపెట్టినా తన మాతృ భూమినే కోరుకున్నాడు, కానీ స్వార్థం చూప లేదని చెప్పిందట. అయితే కొన్ని కారణాల రీత్యా అతని పర్యటన రద్దయ్యింది. ఈ విషయాలు "బుక్ ఆఫ్ ప్రెసిడెంట్ యుఎస్ఏ"లో పేర్కొన్నారు. మహారాణా ప్రతాప్ 7 అడుగుల ఎత్తు ఉండేవాడు. 235 కిలోల బరువున్న మహారాణా యుద్ధ సామగ్రి ఉదయపూర్ ప్యాలెస్‌లో భద్రపరచ బడింది. భాలా (ఈటె) మాత్రమే 35 కిలోల బరువు ఉంటుంది. అల్ బరౌని అనే రచయిత మహారాణా ప్రతాప్ దగ్గర ఉన్న "రాంప్రసాద్" అనే ఏనుగు గురించి తన పుస్తకంలో రాశాడు. మేవాడ్ మీద యుద్ధం చేసేటప్పుడు మహారాణా ప్రతాప్ తోపాటు అయన ఏనుగు రాంప్రసాద్‌ను కూడా బంధిగా పట్టుకుంటే సరిపోతుందని అక్బర్ తన సైన్యంతో అన్నాడు. రాంప్రసాద్ మొఘలకు చెందిన 13 ఏనుగులను హత మార్చింది. అలాగే దాన్ని బంధించడానికి 7 పెద్ద ఏనుగుల మీద 14 మంది నైపుణ్యం కలిగిన మావటిలు చక్రవ్యూహం పన్నారని అల్ బరౌని తన రచనలో పేర్కొన్నాడు. బంధించిన రాంప్రసాద్‌ను అక్బర్ ముందు నిలబెడితే దానికి "పీర్ ప్రసాద్" అని నామకరణం చేశాడు. అయితే ఆ ఏనుగు 18 రోజుల వరకు మంచి నీళ్లు కూడా ముట్టు కోకుండా ప్రాణాలు కోల్పోయింది. తర్వాత ఈ దృశ్యాన్ని చూసిన అక్బర్ ఈ ఏనుగునే వంచలేక పోయాను... మహారాణాను ఎలా వంచగలుగుతా అని అన్నాడట. మహా రాణా ప్రతాప్ సింహ్ చనిపోయాక అక్బర్ కూడా కన్నీళ్లు పెట్టుకున్నట్లు చరిత్ర కారులు పేర్కొన్నారు. రాణా గుర్రం అయిన "చేతక్" మహారాణాను మోస్తూ, 26 అడుగుల కందకం మీద నుంచి దూకి అది దాటిన తరువాత చనిపోయింది. అంతకంటే ముందే దానికి ముందు కాలు విరిగి ఉన్నప్పటికి ఆ కందకాన్ని దుమికింది. అది ఎక్కడైతే చనిపోయిందో, అదే ప్రదేశంలో దాని గౌరవార్థం చేతక్ మందిరం కట్టారు. చేతక్ ఎంత బలమైనదంటే తన ఎదుట ఏనుగుమీద ఉన్న సైనికుణ్ణి అందు కోవటానికి అంత ఎత్తులో గాలిలో ఎగిరేది. అంతటి శక్తి కలిగినది కనుకే చేతక్ పేరును ద్విచక్ర వాహనానికి పెట్టడం గమనార్హం. హల్ది ఘాట్ యుద్ధం జరిగి 300 సంవత్సరాల తరువాత కూడా అక్కడి నేలలో కత్తులు లభించాయి. చివరి సారిగా 1985 లో ఒక ఆయుధం దొరికింది. "ఒంటరిగా, మరే రాజపుత్ర రాజ్యాల మద్దతూ లేకుండా మొగలు సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్యం, రాజపుత్ర శౌర్య ప్రతాపాలను, వారి ఆత్మ గౌరవాన్నీ, వారి విలువలనూ వివరించే గొప్ప గాథ. రాణా ప్రతాప్ అవలంబించిన యుద్ధ తంత్రాన్ని ఆ తరువాత మాలిక్ అంబర్, ఛత్రపతి శివాజీలు కూడా అనుసరించారని", చారిత్రికుడు సతీష్ చంద్ర పేర్కొన్నాడు.

# పద కవితా పితామహుడు

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 – ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది.

క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య



ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు.

ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు.

గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు. అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

# మనువాద భావాజాలం రుద్దడానికేనా?


ప్రాంతీయ పార్టీలను లోబర్చుకుని ఆయా రాష్ట్రాల్లో బీజేపీ పట్ల ఆగ్రహంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఓట్లు ప్రాంతీయ పార్టీలకు పడేలా చేసి ఓట్ల చీలికతో గెలుపును సునాయాసం చేసుకుంటోంది బీజేపీ. గత రెండు ఎన్నికల్లో ఈ విషయం సుస్పష్టం అయింది. ఇప్పటికైనా దేశంలోనీ ఈ వర్గ ప్రజలు ఏకమై బీజేపీ కబంధ హస్తాలలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు దూరంగా ఉండి కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలి. ఈ పది సంవత్సరాల మోడీ ప్రభుత్వ హయాంలో ఒక్కటంటే ఒక్క చట్టం కూడా ప్రజల జీవితాలలో వెలుగులు తీసుకురాకపోగా వారి బతుకులను 10 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్ళింది. ఆర్థికంగా ప్రజలు నలిగిపోయి వారి జీవితాలు అగమ్యగోచరంగా తయారు అయ్యాయి. నోట్ల రద్దుతో దేశంలో అవినీతి లేకుండా చేస్తాం అని, ఉగ్ర జాడలు లేకుండా చేస్తాం అని తెలిపి ప్రజలను నమ్మించి వారిని వారి జీవితాలను చౌరస్తాలో నిలబెట్టారు. నల్లధనం పోకపోగా బడాబాబుల దగ్గర ఉన్న పైసలు అన్ని మోడీ పుణ్యమా అని వైట్ మనీగా మారిపోయింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2018 ఆగస్టులో ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. 99 శాతం బ్యాంకు నోట్లు బ్యాంకులకు తిరిగి వచ్చాయి. నోట్ల రద్దు వల్ల నల్ల ధనాన్ని బయట పెట్టలేకపోయారు అనే విషయం అర్థమైపోయింది.

అదానీ, అంబానీలకు ఈ దేశాన్ని పూర్తిగా రాసి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చి ఈ దేశ రైతును కార్పొరేట్ వ్యవస్థకు




ఊడిగం చేసేలా, బానిసగా నిలిచేలా చట్టం రూపొందించి అమలు చేసే ప్రయత్నం చేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అదే ప్రజల్ని జాగృతి చేస్తూ వారిలో ఆత్మస్థైర్యం నింపుతూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సాగే పోరాటానికి నాయకత్వం వహించింది. దేశంలోని అనేక రాష్ట్రాల నుండి రైతులు చేస్తున్న పోరాటాన్ని చూసి మోడీ ప్రభుత్వం వెనుక అడుగు వేయక తప్పలేదు. అసలుకే ఎసరు వచ్చేలా ఉందని గ్రహించి రైతులను చర్చలకు పిలిచి నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంది ఈ ప్రభుత్వం. కానీ వీరి నిరంకుశ వైఖరి వల్ల ప్రాణాలు కోల్పోయిన రైతుల ప్రాణాలు ఐతే తిరిగి ఇవ్వలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం చేసే దమనకాండను ఏ మేధావి ప్రశ్నించినా, ఏ యూనివర్సిటీ విద్యార్థి నిలదీసినా, ఏ ప్రజాస్వామ్యవాది ఎత్తి చూపినా అతని మీద అర్బన్ మావోయిస్టు ముద్ర వేసి వారి ఇళ్లలో సోదాలు పేరుతో దాడులు నిర్వహించి రోజులు తరబడి జైలో ఉంచుతున్నారు. ఇప్పుడు కొత్తగా ఆప్ కి బార్ మోడీ సర్కార్ ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ పేరుతో 400 సీట్లు కావాలి అనీ, తద్వారా దేశంలో 100 రోజులు లోనే సమూల మార్పులు తీసుకొస్తామని పేర్కొంటున్నారు, బలహీన వర్గాల ప్రజల హక్కులను కాలరాసే మరిన్ని చట్టాలు తెస్తారు ఏమో అనే భయం ఇప్పుడు ప్రతి ఒక భారతీయుడి మదిలో కదులుతోంది. మోడీ నేతృత్వంలో బీజేపీ 400 సీట్లు కావాలి అంటోంది. వారన్నట్లు 400 సీట్లు వస్తే జమ్మూ కాశ్మీర్ మీద ప్రయోగించిన ఆర్టికల్ 370 రద్దు లాంటి నిర్ణయాలు మిగతా రాష్ట్రాల మీద ప్రయోగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బీజేపీని ఎప్పుడూ ఆదరించని ఈ రాష్ట్రాల మీద తమ అధికారం ఉపయోగించి ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉండే ఉంటుంది. దేశంలో మనువాద భావజాలం నడవాలి అంటే 400 సీట్లు సాధించే దిశగా ముందుకు సాగాలి అని ఆర్ఎస్ఎస్ కూడా బీజేపీని నిర్దేశించినట్లు చెబుతున్నారు, ఇప్పటికైనా దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు ఏకమై బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయకపోతే భవిష్యత్తు తరాలు మనల్ని క్షమించవు. రాబోయే తరాలకు, మన వారసులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల కేంద్రంలోని యసి కాలనిలో సుమారు 60 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పోతంగల్, కోటగిరి మండలాల అధ్యక్షులు పుప్పాల శంకర్, షాయిద్, ఎంపీటీసీ కొట్టం మనోహర్,గంగాధర్ దేశాయి,కొత్తపల్లి సింగల్ విండో చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ రాంపూర్ శ్రీనివాస్, సలీం, బర్ల మధు,కొల్లూర్ కిషోర్,ఆఫ్జాల్,నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.20లక్షల పాలసీ చెక్కు అందజేత



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** కమ్మర్పల్లి మండలం ఉప్లూర్ కు చెందిన డకూరి చక్రవర్తి(45) ఇటీవల రహదారి ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు ఏర్గట్ల మండల కేంద్రంలోని ఎస్బీఐ శాఖలో జనరల్ పీఏఐ ఇన్సూరెన్స్ పాలసీని చేశారు దీనికి సంబంధించిన రూ.20లక్షల పాలసీ చెక్కును బ్యాంకు అధికారులు నామిని అయిన మృతుడి భార్య లతకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజరు రాము మాట్లాడుతూ.. ప్రభుత్వాలు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్ట కాలలలో పనికొచ్చే పాలసీలను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు దర్మపురి, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు

## మున్నూరు కాపుల ఐక్యత చాటే సమయం వచ్చింది

**– మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వనం గంగాధర్**



**వాస్తవ నేస్తం,కోటగిరి:** మున్నూరు కాపులు తమ ఐక్యత చాటుకునే సమయం వచ్చిందని బాన్సువాడ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు వనం గంగాధర్ అన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని గురువారం సాయంత్రం మున్నూరు కాపు సంఘంలో కాపు కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ నుంచి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా మున్నూరు కాపు ముద్దుబిడ్డ గాలి అనిల్ కుమార్ ను మాజీ మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించి రాజకీయంగా అవకాశం కల్పించారాని ఆయన అన్నారు. కాబట్టి మున్నూరు కాపు కులస్తులంతా ఏకంమై గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించి మన ఐక్యత చాటలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పత్తి లక్ష్మణ్, కూచి సిద్దులు, బీర్కూర్ సంతోష్, పాకాల సాయిలు, కర్నె గజేందర్, బీర్కూర్ శ్యామ్, బర్ల గంగారాం, పోశెట్టి, అనిల్, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్ధిక ఆర్ధిక సహాయం అందజేత



**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సున్నం హన్మవ్వ అనే వృద్ధురాలు మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం తెల్ల రవిఅన్న యువసేన ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెల్ల రవికుమార్,బీమా సాయి రెడ్డి, చిన్న అరవింద్, కప్ప సంతోష్, శ్రీకాంత్, భారత్,తదితరులు ఉన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా: బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని ఆదిలాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేష్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతో పాటు సితాగోంది, తోషం గ్రామాలలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ప్రధాని నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.దేశంలో మరింత అభివృద్ధి జరగాలంటే మరొక్కసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయడం ఎంతైనా అవసరం ఉందన్నారు. ప్రజలు కమలం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, మండల అధ్యక్షులు కేంద్రే శివాజీ, జిల్లా అధికార ప్రతినిధి కేంద్రే లక్ష్మణ్, నాయకులు నాగర్గోజే భరత్, వాగ్మరే శైలేందర్, మాజి జెడ్పిటిసి కేశవ్ గితే కుంట నారాయణ, జునుగురు మహేష్ వామన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండలంలోని డోంగర్ గావ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు డోంగర్ గావ్ మాజీ సర్పంచ్ ఓర్సు లక్ష్మి తనయుడు ఓర్సు మారుతి గురువారం బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ మరియు మాజీ ఎంపిటిసి రౌఫ్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయనను ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరినట్టు ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ ,బిజెపి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి అయిన ఆత్రం సుగుణక్క ను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడేశీలా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్, నాయకులు అంకతి రవీ, బాలాజి పటేల్, నాగ్ నాథ్ అప్పా, కరాడ్ బ్రహ్మానంద్, మేస్రం జలంధర్, షకీల్, సలీం ఆవుల రామేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో పేదరికం, నిరుద్యోగం పెరిగింది



**వాస్తవ నేస్తం,భీంపూర్:** గత 10 సంవత్సరాల బీజేపీ పరిపాలనలో దేశంలో పేదరికం, ఆకలిచావులు, నిరుద్యోగం పెరిగి,అసమానతలు తారా స్థాయికి చేరాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ అన్నారు..గురువారం మండలంలోని పిప్పల్ కోటి గ్రామంలో సీపీఎం పార్టీ అద్వారియంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటి ఇంటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి బీజేపీ పార్టీ గెలిస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తారని,రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాల రాస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనల మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు భొజ్జ ఆశన్న,నాయకులు దోనిపెల్లి స్వామి,అనిల్,రమాకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియాల్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం




**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల కేంద్రంలొ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియాల్ కళాశాలలో(బాలురు) 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ,బైపీసీ ఇంగ్లీష్ మీడియం మొదటి సంవత్సరంలో అర్హులైనా మైనారిటీ,మైనారిటీయేతర అభ్యర్థులకు అడ్మిషన్లు ప్రారంభిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ ముబిన్ తెలిపారు.75% (60) సీట్లు మైనారిటీ విద్యార్థులకు,25%(20) బీసీ-10,యస్ టీ -4,ఓసీ-2 సీట్లు రిజర్వ్ చేయబడ్డాయి. 2024 లో ఉతీర్ణులయినా ఎస్ ఎస్ సి విద్యార్థులకి అన్ని పని దినాలల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కళాశాల కార్యాలయంలో దరఖస్తూ చేసుకోవాలని తెలియజేశారు. జరిగింది సంప్రదించవలసిన నంబర్ 9154365020 మొదటి దశ అడ్మిషన్లు తేదీ 09-05-2024 చివరి తేదీ 31-05-2024, తరగతులు 01-06-2024 నా ప్రారంభించబడతాయి అన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం



**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగాల్ మండలంలో బిజెపి ప్రచారం జోరందుకుంది. మండల కేంద్రంలోని కల్లూరు గ్రామంలో 28,29 బూతులలో ఇంచార్జ్ లు పాశం బాలకృష్ణ, మెత్రి కిరన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.మే 13 సోమవారం రోజున జరిగే ఎన్నికలలో ప్రజలు కమలం పువ్వు గుర్తు ఓటు వేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజుపటల్, మక్కాయ,దంబోయ్ సంతు,మెత్రి సాయిలు,విజెందర్ గంగదాస్,లింగం,పోశెట్టి,దుర్కి సాయి,బైసాబ్,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం సిలిండర్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్దే లక్ష్యంగా చేసుకుని ఆదిలాబాద్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న రాథోడ్ సుభాష్ యొక్క సిలిండర్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సుభాష్ అన్న సైన్యం టీం సభ్యులు కొత్త పల్లి, హిరాపూర్ తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతమున్న పార్టీలకు , నాయకులకు ఎన్నో అవకాశాలు ఇచ్చారని , వారి ఎలాంటి ఫలితం లేదు అని పార్టీలకు బుద్ధి చెప్పాలంటే స్వతంత్ర అభ్యర్థి కి ఓటు వేయాలని టీం సభ్యులు కోరారు. నిరుద్యోగ యువత ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. తండాలకు రోడ్లు, ఆదివాసి గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య పరిష్కారం చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు కూడా రాథోడ్ సుభాష్ గెలుపు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెప్పడం కొసమెరుపు. ఈ కార్క్రమంలో లా టే శ్రీనివాస్ , రాథోడ్ సంజీవ్ కుమార్, కదం ఖండు గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యేలకు వేణుగోపాల్ స్వీట్ వార్నింగ్



**హైదరాబాద్ :** ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగానే వారికి పదవులు ఉంటాయని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఎన్నికలకు మరో ఐదు రోజులే ఉన్నందున రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులతో జూమ్ ద్వారా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ, మంత్రు లు, ఎమ్మెల్యేలు, లోక్‌సభ నియోజకవర్గాల అభ్యర్థులు, ఇన్‌చార్జీలు పాల్గొన్నారు. ఈ భేటీకి మంత్రి దామోదర రాజనర్సింహ, 15 మం ది ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడంపై కెసి వేణుగోపాల్ అసహనం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప లువురు నేతల పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గంటకు పైగా సాగిన ఈ జూమ్ మీటింగ్‌లో పార్టీ నేతలకు ఆయన దిశానిర్దేశం చే శారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారం, నియోజకవర్గాల్లో పా ర్టీల బలాబలాలు తదితరాల అంశాలపై సిఎం రేవంత్ రెడ్డి, విక్రమార్క, దీపాదాస్ మున్షీ, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు వివరించా రు.ఈ సందర్భంగా కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణలో అధిక స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించబోతుందని, అందుకో సం మరింత ఉత్సాహంతో పని చేయాలని ఆయన సూచించారు. తెలంగాణాలో అధిక స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించబోతుందని ఆయన పేర్కొన్నారు.నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ బాధ్యతను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి చూసుకుంటారని కెసి వేణుగోపాల్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ స్థానాన్ని నిర్లక్ష్యం చేయటంపై ఇన్‌చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కెసి వేణగోపాల్ అసహనం వ్యక్తం చేశారు. అభ్యర్థి గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన నిర్దేశించారు. నియోజకవర్గం లోనే ఉండి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేలను, మంత్రులను సమన్వయం చేయటంలో సరిగా వ్యవహరించడం లేదంటూ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌పై కెసి వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం 'దిశా దశ' మార్చే ఈ ఎన్నికలను ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన ఆదేశించారురు. ఎమ్మెల్యేలు ఎవరూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించ వద్దని కెసి వేణగోపాల్ హెచ్చరించారు.పెండింగ్‌లో ఉన్న రైతుబంధు కూడా ఇప్పటికే పంపిణీ పూర్తి చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమావేశంలో వెల్లడించారు. త్వరలో రుణమాఫీ సైతం చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పార్టీ నిర్ధేశించిన పనిని ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని, పార్టీ నిర్ణయాలను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సిఎం సూచించారు. జూమ్ మీటింగ్‌లో ఎవరెవరు పాల్గొనలేదో నివేదిక ఇవ్వాలని మహేశ్‌కుమార్ గౌడ్‌ను కెసి వేణుగోపాల్ ఆదేశించారు.

# మీరు మొదటిసారి తల్లి అయ్యారా?



తల్లి కావడం చాలా అందమైన అనుభూతి. పిల్లల పెంపకం కోసం, అతని ప్రతి ఆనందం కోసం తల్లి చాలా చేస్తుంది. అయితే ఈ ప్రయాణం అంత సులభం కాదు. ప్రారంభంలో ఒక బిడ్డ పుట్టినప్పుడు ఇది తల్లికి చాలా సంతోషకరమైన సమయం.అయితే దీనితో పాటు వారిపై భారీ బాధ్యత కూడా వస్తుంది. పిల్లల పోషణకు చాలా బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈ సమయంలో స్త్రీలలో అనేక రకాల శారీరక మార్పులు కూడా కనిపిస్తాయి. దీంతో వారు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. అటువంటి పరిస్థితిలో ఇవన్నీ వారి మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. చాలా సార్లు మహిళలు ప్రసవానంతర డిప్రెషన్‌కు గురవుతారు. మీరు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చిన్న బాధ్యతను మరింత మెరుగ్గా నిర్వర్తించగలుగుతారు. అందువల్ల మొదటిసారి తల్లి అయిన తర్వాత, మీరు మీ శారీరక, మానసిక ఆరోగ్యం రెండింటినీ జాగ్రత్తగా చూసుకోవాలి. విశ్రాంతి, చికిత్సతో శరీర వ్యాధులు నయమవుతాయి. కానీ మీ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మీ ఇష్టం. ఈ సమయంలో మీరు ఈ విషయాలపై శ్రద్ధ వహించాలి. మీ కోసం సమయం తీసుకోండి: బిడ్డను కన్న తరువాత అతనిని జాగ్రత్తగా చూసుకోవడం, అతని కోసం సమయం కేటాయించడం చాలా ముఖ్యం. అయితే రోజంతా మీ కోసం కొంత సమయాన్ని వెచ్చించండి. అందులో మీకు సంతోషాన్ని కలిగించే పనులను మీరు చేయవచ్చు.

**మార్పును అంగీకరించండి:** తల్లి అయిన తర్వాత మనం అనేక మార్పులకు లోనవుతారని, అందులో శారీరక మార్పులు కూడా ఉంటాయని మనందరికీ తెలుసు. మీరు ఈ మార్పులను ఎంత సంతోషంగా స్వీకరిస్తారో అది మీకు అంత మంచిది. అందువల్ల, మీ ఆలోచనను సానుకూలంగా ఉంచుకోండి. అలాగే మీ మనస్సులోకి ఎలాంటి ప్రతికూల ఆలోచనలు రానివ్వవద్దు. దీనితో పాటు, మీ జీవితంలో వచ్చే మార్పులను నెమ్మదిగా అంగీకరించండి. లాగే విశ్రాంతి కోసం కొంత సమయం కేటాయించండి. ఈ సమయంలో మీరు కూడా కొంత విశ్రాంతి తీసుకోవాలి. పిల్లలు నిద్రపోతున్నప్పుడు మీ పనిని పూర్తి చేయడం గురించి ఆలోచించకుండా, మీరు ఒక చిన్న కునుకు తీసుకుంటే మంచిది.

# దొండకాయ తింటే మతిమరుపు వస్తుందా!



మనకి సాధారణంగా దొరికేటువంటి వాటిలో దొండకాయ కూడా ఒకటి.. రోజువారీగా వండుకొని కూరగాయలలో దొండకాయ ఫ్రై ని కూడా చాలామంది తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. అయితే మరి కొంతమంది వీటిని తినడానికి దూరంగా ఉంటారు. ఎందుకంటే మతిమరుపు వస్తుందని భ్రమలో చాలామంది ఉంటారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ విషయం వినిపిస్తూనే ఉంది.. కానీ దొండకాయ తింటే మతిమరుపు వస్తుందని విషయం మాత్రం ఎక్కడ ప్రూవ్ చేయలేకపోయారు.. అయితే మరికొన్ని అధ్యయనాలలో మాత్రం బెండకాయ తినడం వల్ల చాలా మైండ్ షార్ప్నెష్ గా మారుతుందని తెలివితేటలు కూడా పెరుగుతాయని వెల్లడించారు.దొండకాయ వల్ల ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే.. దొండకాయ మాగింది తిన్న.. పచ్చివి కూర చేసుకొని తిన్న పోషకాలు మాత్రం పుష్కలంగా లభిస్తాయి.. దొండకాయలలో ఉండేటువంటి మెగ్నీషియం ఐరన్ క్యాల్షియం పొటాష్, జింక్ ,ఫైబర్ ,ప్రోటీన్స్ వంటివి ఎక్కువగా లభిస్తాయి.. అందుకే ఈ దొండకాయలను వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే తినడం మంచిదని వైద్యులు కూడా తెలియజేస్తున్నారు. రక్తహీన సమస్యతో ఇబ్బంది పడేవారు ఈ దొండకాయని తినడం మంచిదని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా దొండకాయ ఐరన్ లోపాన్ని సైతం తగ్గిస్తుందని రక్తహీనతను కూడా దూరం చేస్తుందని.. దొండకాయలలో ఉండే విటమిన్ –దీ నాడీ వ్యవస్థ మీద కూడా పనిచేస్తుందని తెలియజేస్తున్నారు.షుగర్ పేషెంట్లు కూడా దొండకాయను తమ డైట్లో చేసుకొని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రించవచ్చు. దొండకాయను తినడం వల్ల అందులో ఉండే ఫైబర్ కంటెంట్ వల్ల జీర్ణశక్తి కూడా మెరుగుపరిచేలా చేస్తుంది. మలబద్ధక సమస్యను సైతం నివారించడానికి కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా మాగిన దొండకాయలను తినడం వల్ల రుచికి రుచి పోషకాలకు పోషకాలు కూడా అందుతాయి.. ముఖ్యంగా ఇందులో ఉండే గింజలు కూడా శరీరానికి చాలా ఉపయోగపడతాయి. అందుకే దొండకాయలు తినడం వల్ల ఎలాంటి మతిమరుపు రాదని చెప్పవచ్చు

# ధనియాలు రాత్రంతా నీళ్లలో నానబెట్టి.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే..!



వంటగదిలో ఉండే వివిధ పదార్థాలతో పలు వ్యాధులకు ఉపశమనం పొందవచ్చు. ఉదాహరణకు పసుపు, జీలకర్ర, కొత్తిమీర వంటివి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒక్కో మసాలా దినుసులకు ఒక్కో రకమైన ఔషద గుణాలు ఉంటాయి.వీటిని వండి తిన్నా లేదా పచ్చిగా తిన్నా.. ఏ రూపంలో తీసుకున్న ప్రయోజనకరమే. విపరీతమైన వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకు కొత్తిమీర ఎంతో ఉపయోగపడుతుంది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అందుకే వేసవిలో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగినా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీర్ణ సమస్యలకు కొత్తిమీర బాగా ఉపయోగపడుతుంది. కొత్తిమీర గింజల్లో నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. ఫలితంగా జీర్ణశక్తి పెరుగుతుంది. కొత్తిమీర గింజలు పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ పోషకాలతో నిండి ఉంటాయి. కొత్తిమీర గింజల్లో విటమిన్ ఎ, సి, కె ఉంటాయి. కొత్తిమీర విత్తనాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీవక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. కొత్తిమీర గింజల్లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. కాబట్టి ప్రతిరోజూ కొత్తిమీర గింజల నీటిని తాగడం వలన వివిధ రకాల ఫ్లూ, అలెర్జీలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందవచ్చు. కొత్తిమీర గింజలు శరీరంలోని హానికరమైన టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. కాబట్టి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగడం వల్ల శరీరంలోని హానికరమైన టాక్సిన్స్ తొలగిపోతాయి. శరీరం డిటాక్సిఫై అవుతుంది. చాలా మంది తరచుగా యూరినరీ ఇన్ఫెక్షన్స్‌తో బాధపడుతుంటారు. కొత్తిమీర గింజలు ఇలాంటి వారికి బాగా ఉపయోగపడతాయి. యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కొత్తిమీర గింజల నీటిని రోజూ తీసుకోవడం వల్ల నివారించవచ్చు. కొత్తిమీర గింజల డ్రింక్ ఎలా తయారు చేసుకోవాలంటే.. ముందుగా 1 టీస్పూన్ కొత్తిమీర గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని తాగాలి. రుచి కోసం కొంచెం చక్కెర లేదా తేనె చేర్చుకోవచ్చు.

# రెడ్ బనానా బెనిఫిట్స్ తెలిస్తే వదలరు!



మనలో సాధారణంగా చాలామంది ఎక్కువగా అరటి పండ్లు అంటే గ్రీన్ లేదా ఎల్లో అరటి పండ్ల ను మాత్రమే చూసి ఉంటారు.. అయితే ఎర్రటి అరటి పండ్లు చాలా అరుదుగా చూస్తూ ఉంటాము.సాధారణ అరటి పండ్లలో కంటే ఇందులో ఎక్కువగా పోషకాలు ఉంటాయని నిపుణులు సైతం వెల్లడిస్తున్నారు.. మన దగ్గర ఎప్పుడు దొరికేటువంటి పండ్లతో పోలిస్తే ఇందులో విటమిన్స్ పోషకాలు కూడా చాలా ఎక్కువగానే ఉంటాయి. అరటి పండ్లు ఆరోగ్యానికి ఆరోగ్యం జీర్ణక్రియకు కూడా దివ్య ఔషధంగా పనిచేస్తాయని తెలుపుతున్నారు..ఎర్రటి అరటి పండ్లు అధికంగా ఫైబర్ కంటెంట్ ఉండడం వల్ల ఒకటి తిన్న కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది దీంతో సులువుగా బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది.ఎర్రటి అరటి పండ్లు పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది రక్తపోటును సైతం తగ్గించేస్తుంది.. అలాగే ఇందులో ఉండేటువంటి ఫైబర్ వల్ల ప్రేగు కదలికలు కూడా చాలా మెరుగుపడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఎర్రటి అరటి పండ్లలలో కెరోటినాయిడ్స్ , డోపమైన్, విటమిన్ సి వంటివి పుష్కలంగా ఉండడం వల్ల ఇది క్యాన్సర్ గుండె జబ్బుల భారీ నుంచి చాలామందిని విముక్తి చేస్తుందట. వీటితోపాటు ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులను కూడా దూరం చేస్తుందట.ఎర్ర అరటిపండ్లలో బీటా కెరటిన్ చాలా సమృద్ధిగా ఉంటుంది.. రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.. అలాగే బ్యాక్టీరియా వైరస్ ఇతరత్రా హానికరమైన సూక్ష్మజీవులను కూడా మన శరీరంలో లేకుండా చేస్తుందట. సాధారణ అరటిపండ్లలో ఉండేటువంటి చక్కెర స్థాయిలు ఎర్రటి అరటి పండ్లలో చాలా తక్కువగా లభిస్తాయి. అందుకే షుగర్ పేషెంట్లు కూడా వీటిని తినవచ్చు. అలాగే ఎర్ర అరటి పండులో ఉండేటువంటి విటమిన్ ఏ వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.ఇందులో కెరోటి నాయిడ్స్ ఉండడంవల్ల.. చర్మం మీద ఏవైనా మచ్చలు వంటివి తొలగిపోతాయి. అందుకే చాలామంది ఈ ఎర్రటి అరటి పనులు కాస్త ధర ఎక్కువైన కొని తింటూ ఉంటారు.

# వేసవిలో గ్రీన్ టీ తాగొచ్చా?

బరువు తగ్గడానికి వేసవిని ఉత్తమ సమయంగా పరిగణిస్తారు. ఎందుకంటే అధిక చెమట, కొవ్వు ఈ కాలంలో సులభంగా కరిగిపోతుంది. ఈ సీజన్‌లో తేలికైన ఆహారాన్ని తినాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునే వారు చాలా విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. బరువు తగ్గాలనుకునే వారు వ్యాయామంపైనే కాకుండా ఆహారంపై కూడా ఎక్కువ దృష్టి పెట్టాలి. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో ఒకటి గ్రీన్ టీ ముఖ్యమైనది. గ్రీన్ టీ జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే వేసవిలో దీన్ని రెగ్యులర్ గా తాగాలా.. వద్దా.. అనేది ప్రశ్న చాలా మందిలో ఉంటుంది. గ్రీన్ టీని నిరంతరంగా తాగితే లూజ్ మోషన్స్‌కు దారితీస్తుందని కొందరు భావిస్తారు. ఇక వేసవిలో గ్రీన్ టీని రోజూ తాగాలా.. వద్దా.. అని పదేపదే ఆలోచిస్తుంటారు.



గ్రీన్ టీ ప్రయోజనాలు: బరువు తగ్గాలనుకునే వారికే కాదు.. సాధారణ వ్యక్తులు కూడా గ్రీన్ టీ తాగడం వల్ల ఆరోగ్యంగా కనిపిస్తారు. పొట్టలోని కొవ్వును కరిగించడంలో గ్రీన్ టీ హితోధికంగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇది జీవక్రియను పెంచుతుంది. కడుపు అనారోగ్యకరంగా ఉంటే పలు రకాల వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అయితే గ్రీన్ టీ తాగడం ద్వారా కడుపు ఎప్పటి కప్పుడు శుభ్రంగా మారడం వల్ల, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**నిపుణులు ఏమంటున్నారంటే..:** గురుగ్రామ్‌లోని నారాయణ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ మోహిని డోంగ్రే ఏం చెబుతున్నారంటే.. వేసవిలోనే కాదు ఏ సీజన్‌లోనైనా గ్రీన్ టీ తీసుకోవడం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. అయితే వేసవిలో వేడి నుండి ఉపశమనం పొందడానికి గ్రీన్ టీ మంచి ఎంపిక. వాస్తవానికి, వేసవిలో మన శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీని కారణంగా డీహైడ్రేషన్ కూడా సంభవిస్తుంది. దీని వల్ల శరీరం త్వరగా అలసిపోతుంది. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, హైడ్రేట్ గా ఉంచడం సాధ్యమవుతుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవచ్చు.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** వేసవిలో జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను నయం చేయడంలో కూడా గ్రీన్ టీ ఎంతో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. వేసవిలో రోజుకు గరిష్టంగా రెండు కప్పుల గ్రీన్ టీ తాగాలి. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత ఒక కప్పు గ్రీన్ టీ తాగవచ్చు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇక రెండవ కప్పు గ్రీన్ టీని సాయంత్రం లేదా రాత్రి ఎప్పుడైనా తీసుకోవచ్చు. గ్రీన్ టీని ఇంతకు మించి అధికంగా తీసుకోకూడదు. ఎందుకంటే ఇది మలబద్ధకం, అసిడిటీ వంటి అనేక సమస్యలను కలిగిస్తుంది.


# స్థానిక వార్తలు

## ఆస్ట్రేలియాలో చదువులు మరింత భారం



ఆస్ట్రేలియాకు ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వీసా కోఐసం దరఖాస్తు చేసుకునే విదేశీ విద్యార్థుల కనీస బ్యాంక్ బాలెన్స్ మొత్తాన్ని 3,430 డాలర్ల నుంచి 29,710 ఆస్ట్రేలియన్ డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇది మన కరెన్సీలో 16,35,000 రూపాయలకు సమానం. ఈ నిబంధన మే 10 నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. గడిచిన ఏడు నెలల్లోనే విద్యార్థుల బ్యాంక్ బ్యాలెన్స్‌ను పెంచడం ఇది రెండోసారి. ఈ నిర్ణయం మూలంగా భారత విద్యార్థులపై భారం పడనుంది. దేశంలోకి వలసను నిరోధించేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకుంటున్న పలు చర్యల్లో ఇది ఒకటి. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులు అక్కడ సంవత్సర కాలం పాటు నివాసం ఉండేందుకు అవసరమైన ఖర్చుల మొత్తాన్ని బ్యాంక్ బ్యాలెన్స్‌గా చూపించాల్సి ఉంటుంది. వీసా డిపాజిట్ కనీస పరిమితి 21,041 ఆస్ట్రేలియా డాలర్లుగా ఉండేది. గత సంవత్సరం అక్టోబర్‌లో ఈ పరిమితిని 24,505 ఆస్ట్రేలియా డాలర్లకు పెంచారు. తాజాగా దీన్ని 29,710 ఆస్ట్రేలియా డాలర్లకు పెంచారు. ఇది 19,576 అమెరికన్ డాలర్లతో సమానం. కోవిడ్ తరువాత ఆస్ట్రేలియాకు వలసలు ఎక్కువయ్యాయి. ఫలితంగా అద్దె ఖర్చులు భారీగా పెరిగాయి. పెరుగుతున్న విద్యార్థుల వలసలు, మోసపూరిత దరఖాస్తులను నిరోధించేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యల్లో భాగంగా విద్యార్థి వీసాలపై కఠిన నిబంధనలు విధిస్తోంది. విద్యార్థులను ఎంపిక చేసుకోవడంలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 34 విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హోం శాఖ హెచ్చరించింది. ప్రధానంగా భారత్, చైనా, ఫిలిప్పీన్స్ దేశాల నుంచి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఆస్ట్రేలియాకు వెళ్తుతున్నారు. 2023 జనవరి– సెప్టెంబర్ నాటికి మన దేశం నుంచి 1.2 లక్షల మంది విద్యార్థులు ఆస్ట్రేలియాలో ఉన్నత చదువుల కోసం వెళ్లారు.

## భారత్‌లోకి గూగుల్ వాలెట్




భారత్‌లో అండ్రాయిడ్ యూజర్ల కోసం గూగుల్ ప్రైవేట్ డిజిటల్ వాలెట్‌ను విడుదల చేసింది. ఇందులో లాయల్టి కార్డులు, మూవీ టికెట్లు, పాస్‌లు, ఐడీలు భద్రంగా స్టోర్ చేసుకోవచ్చు. ఇది గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. దీని మూలంగా గూగుల్ పే పై ఎలాంటి ప్రభావం ఉండదని, అది ప్రాథమిక చెల్లింపుల యాప్‌గా కొనసాగుతుందని గూగుల్ తెలిపింది. ప్రధానంగా లావాదేవీలు కాకుండా ఇతర అవసరాల కోసమే ఈ వాలెట్‌ను రూపొందించినట్లు తెలిపింది. ఈ గూగుల్ వాలెట్‌లో ఫోన్‌లోనే మెట్రో కార్డులు, విమాన టికెట్లు, బస్ పాస్‌లు యాడ్ చేసుకోవచ్చు. గూగుల్ సెర్చ్ నుంచి అందిన సమాచారంతో ప్రయాణ సమయాల్లో మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. లాయల్టి, గిఫ్ట్ కార్డులను గూగుల్ వాలెట్‌కు అనుసంధానం చేసుకోవచ్చు. ఫలితంగా వాటి గడువు ముగుసే లోపు ప్రయోజనాన్ని పొందేలా ఎప్పటికప్పుడు గుర్తు చేస్తుంది. క్రికెట్ మ్యాచ్, సినిమా, ఏదైనా ఎంటర్‌టైన్‌మెంట్‌ను వాలెట్‌కు జత చేసుకోవచ్చు. దీని వల్ల సమయానికి వాలెట్ అప్రమత్తం చేస్తుంది. గూగుల్ వాలెట్‌లో భద్రపరిచే ప్రతి స మాచారం పూర్తి సురక్షితంగా ఉంటుందని సంస్థ తెలిపింది. టూ స్టెప్ వెరిఫికేషన్, ఫైండ్ మై ఫోన్, రిమాటటట్ డేటా ఎరేజ్, కార్డు నంబర్లను బహిర్గ తం చేయకుండా ఎన్‌క్రిప్టెడ్ పేమెంట్ కోడ్ వంటి గూగుల్ భద్రతా ఫీచర్లన్నీ వాలెట్‌కు వర్తిస్తాయి.


# టాటా నుంచి కొత్త సీఎన్‌జీ కారు




ప్రముఖ కంపెనీ టాటా నుంచి విడుదలైన ఎస్‌యూవీలలో నెక్సాన్ ఒకటి. ఈ కారుకు మార్కెట్ లో మంచి ఆదరణ లభించింది. అమ్మకాలలో కూడా ముందుకు దూసుకుపోయింది. ఇప్పుడు ఈ కారును సీఎన్ జీ వెర్షన్ లో తీసుకువచ్చేందుకు కంపెనీ సన్నాహాలు చేస్తుంది. ఎప్పుడు విడుదల చేస్తుందనే విషయంపై స్పష్టత లేనప్పటికీ ఈ విషయం మార్కెట్ ను ఊపేస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం నెక్సాన్ సీఎన్‌జీ వెర్షన్ విడుదలకు కొన్నినెలల సమయం పడుతుంది. మారుతీ బ్రెజ్జాతో ఈ టాటా కారు పోటీపడుతుందని భావిస్తున్నారు. 2024లో కారును విడుదల చేయడానికి టాటా మోటార్స్ పనిచేస్తోంది. ఇప్పటికే హ్యారియర్, సఫారీ ఎస్ యూవీల కొత్త ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌లను మార్కెట్ కు పరిచయం చేసింది. ఇక నెక్సాన్ సీఎన్ జీ వెర్షన్ ను విడుదల చేసేందుకు సన్నద్ధమైందని తెలుస్తోంది. ఇటీవల ఈ కారును అనేక సార్లు పరీక్షించారు. గత సంవత్సరం జరిగిన ఆటో ఎక్స్‌పో మోటార్ షోలో కూడా ప్రదర్శించారు. దీంతో నెక్సాన్ త్వరలోనే విడుదల కానుందని భావిస్తున్నారు. రాబోయే నెలల్లో తేదీ నిర్ణయించి ఉంటారని అంచనా వేస్తున్నారు. 5 స్టార్ జీఎన్ సీఏపీ రేటెడ్ నెక్సాన్ కారు భారతీయ మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న సబ్–4 మీటర్ ఎస్ యూవీగా చెప్పవచ్చు. హ్యుందాయ్ వెన్యూ, మారుతీ సుజుకి బ్రెజ్జా వంటి కార్లకు పోటీగా ఉంది.

ప్రస్తుతం నెక్సాన్ కారును వివిధ ఇంధన రకాలు, ప్రసార ఎంపికలలో విక్రయిస్తున్నారు. దీనిలో 6–స్పీడ్ ఎంటీ, 7 స్పీడ్ డీసీఏ, 6 స్పీడ్ ఏఎమ్టీ, 5 స్పీడ్ ఎంటీ వరకూ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లు ఉన్నాయి. అలాగే పెట్రోలు, డీజిల్, ఎలక్ట్రిక్ వెర్షన్ లో కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం ఈ కారు ధర (ఐసీఈ) రూ. 8.14 లక్షల (ఎక్స్ షోరూమ్, ఢిల్లీ) నుంచి రూ.15.80 లక్షల (ఎక్స్ షోరూమ్, ఢిల్లీ) వరకు ఉంది. అలాగే సీఎన్ జీ కారు 9.50 లక్షల నుంచి 10.50 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ ఉంటుందని అంచనా వేస్తున్నారు. టాటా నెక్సాన్ అంతర్గత లేఅవుట్ స్థిరంగా ఉంటుంది. 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, టచ్ స్క్రీన్ సిస్టమ్, వైర్‌లెస్ స్మార్ట్‌ఫోన్ ఛార్జర్, రెండు స్పోక్ స్టీరింగ్ వీల్‌పై ఇల్యూమినేటెడ్ టాటా లోగో, ఏసీ కంట్రోల్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, సన్‌రూఫ్ వంటివి ఉంటాయని భావిస్తున్నారు. నెక్సాన్ సీఎన్ జీ 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్తో వస్తుంది. ప్రస్తుతం ఉన్న పెట్రోల్ వెర్షన్ లో నెక్సాన్ 118 హెచ్పీ శక్తిని, 170 ఎన్‌ఎం టార్క్‌ను అందిస్తుంది. అయితే సీఎన్జీ వెర్షన్ లో అవుట్‌పుట్ కొద్దిగా తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఇది ట్విన్ సిలిండర్ సీఎన్ జీ ట్యాంక్‌తో కూడా వస్తుంది.

# దేశంలో పెరుగుతున్న ఘోస్ట్ మాల్స్



దేశంలో కొనుగోలుదారుల అభిరుచులు మారిపోతున్నాయి. ఎక్కువ మంది ఆన్‌లైన్‌పై ఆధారపడి షాపింగ్ చేస్తున్నారు. లేదంటే మెరుగైన షాపింగ్ అనుభూతి కోసం పెద్ద పెద్ద మాల్స్‌కు కుటుంబాలతో కలిసి వెళ్లి షాపింగ్ చేస్తున్నారు. దీంతో చిన్నచిన్న షాపింగ్ మాల్స్ గిరాకీ తగ్గుతోంది. దీంతో ఇవి ఘోస్ట్ మాల్స్‌గా మారిపోతున్నాయి. సాధారణంగా ఉన్న మాల్ ప్రాపర్టీలో 40 శాతం ఖాళీగా ఉంటే వాటిని ఘోస్ట్ మాల్స్‌గా వ్యవహరిస్తారు.దేశంలోని 8 ప్రధాన నగరాల్లో ఇలాంటి మాల్స్ 2022లో 57 ఉంటే, 2023 నాటికి 64కు పెరిగాయని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ఈ సంస్థ థింక్ ఇండియా థింక్ రిటైల్ 2024 పేరుతో ఒక నివేదిక విడుదల చేసింది. 29 నగరాల్లో 58 హైస్ట్రీట్స్, 340 షాపింగ్ సెంటర్లను పరిశీలించాక నైట్ ఫ్రాంక్ ఈ నివేదికను రూపొందించినట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా గత సంవత్సరం 64 ఘోస్ట్ మాల్స్ వల్ల 13.3 మిలియన్ చదరపు అడుగుల లీజు స్థలం నిరుపయోగంగా మారినటలు నైట్ ఫ్రాంక్ పేర్కొంది. 2022తో పోలిస్తే ఇది 58 శాతం పెరిగినట్లు తెలిపింది. ఢిల్లీ రాజధాని ప్రాంతంలో అత్యధికంగా ఘోస్ట్ మాల్స్ ఉన్నాయని వెల్లడించింది. ఢిల్లీ తరువాత ముంబై, బెంగళూర్ ఉన్నాయి. హైదరాబాద్‌లో 19 శాతం ఘోస్ట్ మాల్స్ తగ్గినట్లు నైట్ ఫ్రాంక్ తన నివేదికలో తెలిపింది. దేశవ్యాప్త ట్రెండ్‌ను పరిశీలించినప్పుడు లక్ష చదరపు అడుగుల లీజు స్థలం కలిగిన చిన్న చిన్న మాల్స్‌లో వేకెన్సీరేటు 36 శాతంగా ఉంది. 5 లక్షల కంటే ఎక్కువ చదరపు అడుగులు కలిగిన పెద్ద షాపింగ్ మాల్స్‌లో వేకెన్సీ రేటు 5 శాతం మాత్రమేనని పేర్కొంది. మిడ్ లెవల్ షాపింగ్ మాల్స్ వేకెన్సీ రేటు 15.5 శాతంగా ఉందని వెల్లడించింది.ఘోస్ట్ మాల్స్ వల్ల రిటైల్ సెక్టార్‌కు 6,700 కోట్ల మేర నష్టం వచ్చిందని నైట్ ఫ్రాంక్ ఇండియా పేర్కొంది. చిన్న మాల్స్‌కు పెద్దగా ఆదరణ లేకపోవడంతో ప్రాపర్టీ ఓనర్స్‌కు సవాల్‌గా మారిందని, అద్దెదారులను ఆకర్షించడంలో వారు విఫలమవుతున్నారని తెలిపింది. గ్రేడ్ ఏ మాల్స్ వినియోగదారులతో కిటకిటలాడుతుండగా, గ్రేడ్ సి మాల్స్ ఘోస్ట్ సెంటర్లుగా మారుతున్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బాలాజీ చెప్పారు. కొన్ని చిన్న చిన్న మాల్స్ మూతపడుతున్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా డైరెక్టర్ గులాం జియా చెప్పారు. వినియోగదారుల అభిరుచి, మార్కెట్ పరిస్థితులకు అనుగుణగా రిటైల్ స్పేస్‌ను డెవలప్ చేయాల్సిన అవసరం ఉందని నై ట్ ఫ్రాంక్ నివేదిక అభిప్రాయపడింది.

## ముంబై జట్టులో ముదిరిన 'పాండ్యా' వివాదం..

# తిలక్ వర్మతోనే మొదలు!




ఈ ఐపీఎల్ సీజన్ హార్దిక్ పాండ్యాకు ఏమాత్రం కలిసిరాలేదు. అసలు రోహిత్ శర్మ స్థానంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా అతడిని నియమించినప్పటి నుంచే విమర్శలు వస్తున్నాయి. ఐదు ఐపీఎల్ టైటిల్స్‌ని తెచ్చిపెట్టిన రోహిత్‌ని కాదని, పాండ్యాను కెప్టెన్‌గా ఎందుకు నియమించారంటూ అభిమానులు ట్రోల్స్ చేస్తూ వస్తున్నారు. ఇది చాలదన్నట్టు.. పాండ్యా అత్యంత పేలవంగా ప్రదర్శన కనబరచడం అతనికి మరింత మైనస్‌గా మారింది. కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలమవ్వడంతో.. అతనిపై మరింత వ్యతిరేకత పెరిగేలా చేసింది. ఇలాంటి తరుణంలో.. ముంబై జట్టులో ఉన్న అసంతృప్తులు బయటపడుతున్నాయి.

ఓ ఆంగ్ల పత్రిక వెల్లడించిన కథనం ప్రకారం.. గతంలో మాదిరిగా ముంబై జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఇప్పుడు సందడి వాతావరణం ఏమాత్రం లేదని, హార్దిక్ పాండ్యా నాయకత్వం కూడా ఇబ్బందికరంగా ఉందని కొందరు సీనియర్ ఆటగాళు కోచింగ్ సిబ్బందికి ఫిర్యాదు చేశారట. రీసెంట్‌గా రోహిత్, సూర్య, బుమ్రా లాంటి సీనియర్లతో పాటు మరికొందరు జట్టు ఆటగాళ్లు.. కోచింగ్ సిబ్బందితో సమావేశం అయ్యారని తెలిసింది. ఈ క్రమంలోనే.. ఒక్కొక్కరు పాండ్యా కెప్టెన్సీ శైలిపై తమ అసంతృప్తులు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అంతేకాదండోయ్.. ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న తిలక్ వర్మ హార్దిక్ మధ్య వాగ్వాదం కూడా చోటు చేసుకుందని సమాచారం. ఓ మ్యాచ్ ఓటమికి తనని తప్పు పట్టినట్టు పాండ్యా చేసిన వ్యాఖ్యలే అందుకు కారణమని తేలింది. ఇటీవల ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ముంబై ఇండియన్స్ దాదాపు గెలుపు అంచుల దాకా వెళ్లి ఓటమి పాలైంది. ఆ మ్యాచ్‌లో తిలక్ వర్మనే హయ్యస్ట్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ హార్దిక్‌తో పాటు ఇతర ఆటగాళ్లంతా ఆ మ్యాచ్‌లో విఫలమవ్వగా.. తిలక్ ఒక్కడే ఒంటరి పోరాటంతో జట్టుని నడిపించాడు. కానీ.. చివరికి మ్యాచ్ ఓడిపోవడంతో అతని పోరాటం వృధా అయ్యింది. అయితే.. తిలక్ ఆడిన తీరుని మెచ్చుకోవాల్సింది పోయి, మ్యాచ్ పరిస్థితిపై అతనికి అవగాహన లేకపోవడమే ఓటమికి కారణమని పాండ్యా వ్యాఖ్యానించాడు. అక్షర్ బౌలింగ్‌లో తిలక్ దూకుడుగా ఆడి ఉంటే బాగుండేదన్నాడు. దీంతో నొచ్చుకున్న తిలక్.. డ్రెస్సింగ్ రూమ్‌లో హార్దిక్‌ని నిలదీశాడని, అప్పుడు ఇద్దరి మధ్య వాగ్వాగం జరిగిందని వార్తలొచ్చాయి. మరోవైపు.. హార్దిక్ పాండ్యా నాయకత్వంతో జట్టు సభ్యులు ఏమాత్రం సంతృప్తిగా లేరనే వాదనలను బలం చేకూరిస్తూ ఓ అధికారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రోహిత్ నాయకత్వంలో ముంబై జట్టు పదేళ్లు ఆడిందని.. అందుకే కొత్త మార్పుకు ఇంకా అలవాటు పడలేదని పేర్కొన్నారు. అయితే.. నాయకత్వ మార్పు జరిగినప్పుడు ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం సర్వసాధారణమేనని ఆయన చెప్పుకొచ్చాడు. దీన్ని బట్టి.. ముంబై జట్టులో లుకలుకలు ఉన్నాయన్న మాట నిజమేనని అర్థం చేసుకోవచ్చు.

## చరిత్ర సృష్టించిన సన్‌రైజర్స్..
## టీ20 క్రికెట్‌లో ఆల్‌టైం రికార్డ్




ఒకప్పుడు సరైన బ్యాటింగ్ లైనప్ లేకపోవడంతో.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 150 పరుగుల మైలురాయిని అందుకోవడం కూడా గగనంలా అనిపించేది. కానీ.. ఈ సీజన్‌లో ఊచకోతకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. గాలి ఊదినంత ఈజీగా 200 పరుగుల మార్క్‌ని దాటేస్తోంది. ఇప్పటికే 260ం స్కోర్లను మూడుసార్లు నమోదు చేసి, ఈ ఘనత సాధించిన తొలిజట్టుగా ఎస్ఆర్‌హెచ్ నిలిచింది. ఇప్పుడు లేటెస్ట్‌గా తన ఖాతాలో మరో చారిత్రాత్మక రికార్డ్‌ని లిఖించుకుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంచలన విజయం నమోదు చేసి.. టీ20 చరిత్రలో 150కి పైగా లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేధించిన జట్టుగా సన్‌రైజర్స్ చరిత్రపుటలకెక్కింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేయగా.. లక్ష్య ఛేధనలో భాగంగా సన్‌రైజర్స్ ఒక్క వికెట్ కూడా కోల్పోకుండానే 9.4 ఓవర్లలో (167) ఆ లక్ష్యాన్ని ఛేధించింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (89) అభిషేక్ శర్మ (75) కలిసి విధ్వంసం సృష్టించడం వల్లే.. సన్‌రైజర్స్ ఈ బ్రహ్మాండమైన విజయాన్ని నమోదు చేయగలిగింది. ఇది కేవలం ఐపీఎల్ చరిత్రలోనే కాదు.. యావత్ టీ20 క్రికెట్ హిస్టరీలోనే ఫాస్టెస్ట్ ఛేజింగ్. ఇంతకుముందు ఈ ఘనత బ్రిస్బేన్ హీట్ పేరు మీద ఉండేది. మెల్‌బోర్న్ స్టార్స్ మీద ఆ జట్టు 10 ఓవర్లలోనే 157 పరుగుల లక్ష్యాన్ని ఛేధించి, టీ20 క్రికెట్‌లో 150కి పైగా లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేధించిన జట్టుగా అగ్రస్థానంలో ఉండేది. ఇప్పుడు ఆ రికార్డ్‌ని సన్‌రైజర్స్ బద్దలుకొట్టి.. నంబర్ స్పాట్‌ని కైవసం చేసుకుంది. అంతేకాదండోయ్.. సిక్సుల పరంగానూ సన్‌రైజర్స్ ఆల్‌టైం రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సీజన్‌లో ఆ జట్టు 146 సిక్సులు బాది.. ఓ సింగిల్ ఎడిషన్‌లో అన్ని సిక్సులు కొట్టిన ఏకైక జట్టుగా అవతరించింది. ఇంతకుముందు చెన్నై సూపర్ కింగ్స్ (%జష్ట్రవఅఖుఱ రాబజూవతీ ఖఱఅస్త్రం%) 2018 ఐపీఎల్ సీజన్‌లో 145 సిక్సులతో అగ్రస్థానంలో ఉండేది. ఇప్పుడు ఆ రికార్డ్‌ని ఎస్ఆర్‌హెచ్ పటాపంచలు చేసింది.

# స్పోర్ట్స్

## జాఫ్నా టు ఐపీఎల్.. సన్‌రైజర్స్ కొత్త బౌలర్ గురించి తెలుసా?




హైదరాబాద్: హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు తరపున బుధవారం జరిగిన మ్యాచ్‌లో విజయకాంత్ వియస్కాంత్ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ఈ కొత్త ప్లేయర్ శ్రీలంకలోని జాఫ్నాకు చెందిన క్రికెటర్. లక్నోతో జరిగిన మ్యాచ్‌లో అతనికి అవకాశం కల్పించారు. ఈ లంక లెగ్ స్పిన్నర్‌ను.. వనిందు హసరంగ స్థానంలో తీసుకున్నారు. గాయం వల్ల హసరంగ టోర్నీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందేజ విజయకాంత్ ఇప్పటి వరకు 33 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. దాంట్లో 42 వికెట్లు తీసుకున్నాడు. ఈ 22 ఏళ్ల కుర్ర స్పిన్నర్ ఓ అంతర్జాతీయ టీ20 కూడా ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను ఓ వికెట్ తీసుకుని 28 రన్స్ చేశాడు. ప్రస్తుతం లంక మేటి స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడు. ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్ తరపున వియస్కాంత్ ఆడుతాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో అతను చట్టోగ్రామ్ ఛాలెంజర్స్ తరపున ప్రాతినిధ్యం వమించాడు. ఇక లంక ప్రీమియర్ లీగ్‌లో అతను జాఫ్నా కింగ్స్ తరపున ఆడుతున్నాడు. బుధవారం లక్నోతో జరిగిన మ్యాచ్‌లో అతను 4 ఓవర్లు వేసి 28 రన్స్ ఇచ్చాడు.

# అనుపమ చేతిలో క్రేజీ మూవీలు?



మోస్ట్ బ్యూటిఫుల్ నటీమణి అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం అద్భుతమైన క్రేజ్ ఉన్న నటిగా కెరియర్ను కొనసాగిస్తుంది. ఈమె పోయిన సంవత్సరం కార్తికేయ 2 అనే మూవీ తో అదిరిపోయే రేంజ్ విజయాన్ని అందుకుంది. ఈ మూవీ తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా విడుదల అయ్యి సూపర్ సక్సెస్ కావడంతో ఈ నటి క్రేజ్ ఇండియా వ్యాప్తంగా పెరిగిపోయింది. తాజాగా ఈమె టిల్లు స్క్వేర్ అనే సినిమాలో హీరోయిన్గా నటించింది. ఈ మూవీ కూడా 125 కోట్లకు పైగా కలెక్షన్ లను కొల్లగొట్టడంతో ఈ బ్యూటీ క్రేజ్ మరింతగా పెరిగిపోయింది. దానితో ఈమెకు వరుస సినిమా అవకాశాలు దక్కుతున్నాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో ఏకంగా ఐదు సినిమాలు ఉన్నాయి. ఆ సినిమాలు ఏవి అనే విషయాలను తెలుసుకుందాం. ఈమె ప్రస్తుతం హనుమాన్ సినిమాతో దర్శకుడుగా సూపర్ క్రేజ్ ను సంపాదించుకున్న ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఆక్టోపస్ అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందుతున్న సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ తో పాటు సినిమా బండి దర్శకుడి దర్శకత్వంలో రూపొందుతున్న పరదా అనే సినిమాలో కూడా నటిస్తోంది. ఈ మూవీ కి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను కొన్ని రోజులు విడుదల చేయగా దానికి మంచి రెస్పాన్స్ జనాల నుండి లభించింది. ఇకపోతే ఈ బ్యూటీ తమిళ్ లో పెట్ డిటెక్టివ్ అనే మూవీ లో నటిస్తోంది. ఈ సినిమాకు ప్రణీష్ విజయన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ లతో పాటు ఈమె బైసన్ అనే సినిమాలో కూడా నటిస్తోంది. ఈ మూవీ కి ధృవ్ విక్రమ్ హీరో గా మరి సెల్వరాజ్ దర్శకత్వంలో పా రంజిత్ ఒక నిర్మాతగా చేస్తున్నారు. వీటితో పాటు ఏ ఆర్ జీవా దర్శకత్వంలో లాక్ డౌన్ అనే సినిమాలో కూడా నటిస్తోంది. ఇలా ఈ బ్యూటీ చేతిలో ప్రస్తుతం ఐదు సినిమాలు ఉన్నాయి.

# 'కన్నప్ప' షూటింగ్‌లో జాయిన్ అయిన ప్రభాస్




టాలీవుడ్ హీరో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప' మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే ఈ చిత్రంలో నటించే అగ్ర నటులు తమ పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను కంప్లీట్ చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా కన్నప్ప సెట్స్‌లోకి పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ఎంట్రీ ఇచ్చినట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. ఇక ఈ పోస్టర్‌లో ప్రభాస్ పరమశివుడిగా కనిపిస్తుండగా.. పోస్టర్‌తోనే గూస్ బంప్స్ తెప్పిస్తున్నారు మేకర్స్. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ ఖిలాడీ, నటుడు అక్షయ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంతోనే టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్నాడు అక్షయ్ కుమార్. తాజాగా అతడి పాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయినట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న కన్నప్పలో మోహన్‌బాబు, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ ఇతర నటీనటులు కీ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే సమకూరుస్తున్నారు.

# కామన్ మ్యాన్ వర్సెస్ సూపర్ విలన్




సందీప్ కిషన్ నటిస్తోన్న తాజా చిత్రాల్లో ఒకటి మాయావన్ . ఎపిక్ సైన్ ఫిక్షన్ యాక్షన్ అడ్వెంచర్‌గా ప్రేక్షకుల ముందుకొస్తుంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీని సీవీ కుమార్ డైరెక్ట్ చేస్తున్నాడు. బాలీవుడ్ నటుడు నీల్ నితిన్ ముఖేశ్ విలన్‌గా నటిస్తున్నాడు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. సైన్స్ మానవత్వాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించే ప్రపంచం.. కామన్ మ్యాన్‌కు సూపర్ విలన్‌కు మధ్య సాగే వార్ నేపథ్యంలో వచ్చే ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ అడ్వెంచర్ అంటూ షేర్ చేసిన టీజర్ నెట్టింట వైరల్ అవుతోంది. కామన్ మ్యాన్ కు, సూపర్ విలన్‌కు మధ్య ఎలాంటి పోరు ఉండబోతుందనేది చాలా స్టైలిష్‌గా చూపించబోతున్నట్టు టీజర్‌తో క్లారిటీ ఇచ్చేస్తున్నాడు డైరెక్టర్.

# కత్తి పట్టిన విజయ్




రౌడీ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా టాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు అభిమానులు విజయ్‌కు సోషల్ మీడియా వేదికగా బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. ఇక రౌడీ హీరో పుట్టినరోజు కానుకగా కొత్త సినిమా అనౌన్స్‌మెంట్లు కూడా వచ్చాయి. ఇప్పటికే మైత్రి మూవీ మేకర్స్ విజయ్‌తో కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది. ఇదిలావుంటే తాజాగా మరో మూవీకి సంబంధించి మరో కొత్త అప్‌డేట్ వచ్చింది. రాజావారు రాణిగారు దర్శకుడు రవికిరణ్ కోలాతో విజయ్ దేవరకొండ ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్స్ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో 59వ చిత్రంగా రానున్న ఈ చిత్రం రూరల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కబోతుంది. ఈ రోజు విజయ్ దేవరకొండ బర్త్ డే సందర్భంగా మూవీ నుంచి అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీ నుంచి మోషన్ పోస్టర్ విడుదల చేశారు. 'నా చేతుల మీద ఉన్న రక్తం వాళ్ల చావుకు చిహ్నం కాదు%ౌ% వ్యక్తిగా నా పునర్జన్మకు సంకేతం' అని పోస్టర్‌కు క్యాప్షన్ ఇచ్చారు. ఇక ఈ పోస్టర్‌లో నెత్తురుతో నిండిన కత్తి, ఆ కత్తి పట్టిన చెయ్యి కనిపిస్తుండగా.. 'కత్తి నాదే%ౌ% నెత్తురు నాదే%ౌ% యుద్ధం నాతోనే' అని ఆ పోస్టర్ మీద రాసి ఉంది. విజయ్ తొలిసారి మాస్ యాక్షన్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది.





# సల్మాన్‌తో రష్మిక రొమాన్స్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసిందే. ఈ మూవీ 'సికందర్' టైటిల్‌తో తెరకెక్కు తోంది. ఈ చిత్రాన్ని నదియాద్వాలా గ్రాండ్ సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నదియాద్వాలా నిర్మిస్తున్నారు. సికిందర్‌ను 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఎవరు కనిపించబోతున్నారనే దానిపై క్లారిటీ వచ్చేసింది. సికిందర్‌లో సల్మాన్‌ఖాన్‌తో కన్నడ సోయగం రష్మికమందన్నా రొమాన్స్ చేయబోతుంది. ఈ విషయాన్ని ఫిల్మ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశాడు. పుష్ప సినిమాతో వరల్డ్‌వైడ్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఈ నేషనల్ క్రష్‌ను మురుగదాస్ సికిందర్‌లో ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com